# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
24-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 64

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# టిపిసిసి చీఫ్ పదవికి గండం!






## మహేష్ కుమార్ గౌడ్ మార్పు

## కాంగ్రెస్ అనుకూల మీడియాలో వరుసగా కథనాలు

## సీఎం రేవంత్ విభేదాలతో కారణం అంటూ ప్రచారం

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను మారుస్తారా? ఆయన పనితీరుపై సీఎం రేవంత్ అసంతృప్తితో ఉన్నారా? కొత్త నేత నియామకం ఖాయమా? ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్లో దీనిపైనే చర్చి నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ అనుకూల మీడియాలో కథనాలు వస్తుండడంతో ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది.**



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**పట్టుబట్టి మరి టిపిసిసి అధ్యక్ష పీఠం మహేష్ కుమార్ గౌడ్ కు ఇప్పించుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కానీ ఆయన పని తీరుపై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఈ సమయంలోనే పిసిసి బస్సులు మార్చబోతున్నారంటూ కాంగ్రెస్ అనుకూల ప్రధాన ప్రవంతి మీడియా సంస్థల్లో కథనాలు వస్తుండడం విశేషం. ఈ ప్రచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర గందరగోళానికి దారితీస్తున్నాయి.

**ఫెయిల్యూర్ నాయకుడు అంటూ..**

మరోవైపు మీడియాలో వస్తున్న కథనాలపై టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడారు. ఇది వ్యవహారంపై స్పష్టతనిచ్చారు. మీడియాలో వస్తున్న వార్తలను తాను చాలా లైట్ గా తీసుకుంటున్నానని.. తెలంగాణ పిసిసి పనితీరుపై హై కమాండ్కు పూర్తిగా నమ్మకం ఉందని స్పష్టం చేశారు.

- మిగతా 2వ పేజీలో



# ఎన్డీఏలోకి డిఎంకె?!

2లో

## లోక్సభ మూడింట రెండో వంతు మెజారిటీ కోసం బిజెపి ఆరాటం

## తమిళనాడు రాజకీయాల్లో పరిణామాలను అనుకూలంగా మార్చుకుంటున్న వైనం


## స్టాలిన్తో కీలక చర్చలు

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**

దేశంలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయి. వరుస విజయాలతో దూకుడు మీద ఉంది భారతీయ జనతా పార్టీ. కానీ ఇటీవల పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి నోచుకోకపోవడం ఆ పార్టీకి లోటు. అందుకే మరోసారి సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుతోపాటు నియోజకవర్గాల పునర్విభజన బిల్లు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేస్తోంది.



# 2034 వరకు బిజెపిదే!




## 2029 తర్వాత కాంగ్రెస్ బలపడే ఛాన్స్

## యాక్సిస్ మై ఇండియా అధినేత ప్రదీప్ గుప్తా సంచలన విశ్లేషణ

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** దేశంలో బిజెపి పరిస్థితి ఏంటి? ఇదే ఆధిపత్యం కొనసాగించగలదా? లేకుంటే బ్రేక్ పడుతుందా? కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్షాలు పుంజుకునే అవకాశం ఉందా? జాతీయ రాజకీయాల్లో దీనిపైనే తరచూ చర్చ నడుస్తుంటుంది. దీనిపై తాజాగా ప్రముఖ సెఫాలజిస్ట్ ప్రదీప్ గుప్తా

- మిగతా 2వ పేజీలో

# ఎగరనున్న విమానాలు!



## జూలై 5న భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభం

## జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోదీ

## ఏర్పాట్లు చేసుకుంటున్న ప్రైవేటు ఎయిర్లైన్స్

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఫిక్స్ అయింది. జూలై 15న ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేయనున్నారు. పలు ప్రైవేటు పౌర విమానయాన సంస్థలు అందుకు అనుగుణంగా తమ ప్రయత్నాలు చేస్తున్నాయి. జూలై 8 నుంచి భోగాపురం నుంచి విమానాలు నడుపుతామని పలు విమానయాన సంస్థలు ప్రకటించాయి. అదే జరిగితే ఉత్తరాంధ్రవాసుల చిరకాల వాంఛ తీరనుంది.

**విభజన హామీల్లో..:** రాష్ట్ర విభజన హామీల్లో

2లో

# బిజెపికి షాక్!



## ఏపీ నుంచి రాజ్యసభ ఛాన్స్ లేనట్టే

## టిడిపిలో ఆశావహులు అధికం

## అందుకే ఇవ్వలేమంటున్న చంద్రబాబు

**క్రైమ్ మిర్రర్,, ఏపీ బ్యూరో:** ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు ఎన్నిక జరగనుంది. జూన్లో నలుగురు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల చేసింది ఎన్నికల సంఘం. ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు కూటమి కైవసం చేసుకోనుంది. అయితే పదవుల పంపకం విషయంలో ఇంకా ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. అయితే ఈసారి బిజెపికి ఛాన్స్ లేదు అన్నట్టు ప్రచారం నడుస్తోంది. ఎందుకంటే టిడిపిలో ఆశావహులు అధికంగా ఉండడంతో సీఎం చంద్రబాబు పై ఒత్తిడి పెరుగుతోంది. అందుకే ఈసారి బిజెపికి అవకాశం ఇవ్వకుండా మూడు పదవులను టిడిపి, ఒక పదవి జనసేనకు కేటాయించే అవకాశం ఉన్నట్టు ప్రచారం నడుస్తోంది.



# జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా!

## విప్ పదవికి రాజీనామా చేస్తూ నిర్ణయం

## పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు సమర్పణ

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తన ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా చేశారు..

2లో

# రెండో విడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు

## ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పన మంజూరు



## పాత ఇందిరమ్మ ఇల్ల పూర్తికి నిధులు కేటాయింపు

## జూన్ 1న కొఠారి గ్రామంలో ఆదివాసీల ఇందిరమ్మ కాలనీ ప్రారంభం

## కేబినేట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ

2లో



# రైతులకు ఆధునిక టెక్నాలజీలను అందించాలి

## డిమాండ్ ఉన్న పంటలనే రైతులు సాగు చేయాలి

## వ్యవసాయ వర్సిటీలో విత్తన వారోత్సవాలు ప్రారంభించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భవిష్యత్ వ్యవసాయ రంగంలో కూలీల సమస్య అధికమయ్యే అవకాశం ఉన్నందున డ్రోన్స్ వినియోగం ప్రాముఖ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసారు. తదనుగుణంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన డ్రోన్ ఆధారిత వివిధ వ్యవసాయ విధానాల్ని మంత్రి అభినందించారు. రాజేంద్ర నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ




# బిజెపికి షాక్!

**లింతొలి రెండుసార్లు బిజెపికి ఛాన్స్...**

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకు నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అందులో రెండు పదవులను బిజెపి తీసుకుంది. మరో రెండింటితో టీడీపీ సర్దుబాటు చేసుకుంది. జనసేనకు ఇంతవరకు ప్రాతినిధ్యం లేదు. అయితే ఇప్పుడు నలుగురు సభ్యులు పదవీ విరమణ చేస్తున్నారు. అందులో ఏడాది కిందట రాజ్యసభకు ప్రమోట్ అయిన సానా సతీష్ టీడీపీకి చెందినవారు. ఆయన నియామకం సమయంలోనే మరోసారి అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంకా మిగిలింది మూడు పదవులు. అందులో రెండు పదవులు టిడిపికి, జనసేనకు ఒక పదవి అన్నట్టు చంద్రబాబు నిర్ణయం ఉంది. పార్టీలో ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఈసారి రాజ్యసభ పదవి ఇవ్వలేమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కు చంద్రబాబు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అయితే రాజ్యసభ పదవులు లాంటి అత్యున్నత నిర్ణయాలు రాష్ట్ర బిజెపి తీసుకునే అవకాశం లేదు. అందుకే ఈ విషయంలో కేంద్ర పెద్దలు ఒక నిర్ణయానికి రానున్నారు.

**చంద్రబాబుకు ఇబ్బందే..**

తెలుగుదేశం పార్టీలో చాలామంది సీనియర్లు ఉన్నారు. వారందరికీ పదవుల సర్దుబాటు అంటే కుదిరే పని కాదు. ఒక్క రాజ్యసభ పదవిని బిజెపి తీసుకుంటే టిడిపిలో ఒక సీనియర్ కు మొండి చేసి చూపినట్టే. అందుకే ఈసారి ఛాన్స్ ఇవ్వలేమని చంద్రబాబు బిజెపికి తేల్చి చెబుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే కచ్చితంగా బిజెపి ఒక రాజ్యసభను కోరుకుంటుంది. ఎందుకంటే రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్సీల విషయంలో ఆ పార్టీ పట్టు పట్టడం లేదు. కానీ జాతీయ రాజకీయ కారణాల దృష్ట్యా రాజ్యసభ పదవులను మాత్రం కోరుకుంటుంది. అందులో భాగంగా ఈసారి తప్పకుండా సీటు కేటాయించాల్సిందేనన్న డిమాండ్ బిజెపి పెద్దలనుంచి రానుంది. మరి ఈ విషయంలో ఫైనల్ గా ఏం జరుగుతుందో చూడాలి.

# 2034 వరకు బిజెపిదే!

ఫుల్ క్లారిటీ ఇచ్చారు. దేశంలోనే నెంబర్ వన్ సెఫాలజీ కంపెనీ యాక్సిస్ మై ఇండియా. ఈ సంస్థ అధినేత అయిన ప్రదీప్ గుప్తా దేశ రాజకీయాలపై సంచలన అంచనాలను వెల్లడించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అప్రతిహత ఆధిపత్యం కనీసం 2034 వరకు కొనసాగే అవకాశం ఉందని విశ్లేషించారు. దశాబ్దాల కాంగ్రెస్ విజయ పరంపరను బిజెపి సైతం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. 2034 వరకు అంటే దాదాపు రెండు దశాబ్దాలు ఆ పార్టీ విజయ పరంపరను కొనసాగించనుందన్నమాట.

**రాజకీయ తరాల మార్పు..**

ప్రదీప్ గుప్తా గతంలో కాంగ్రెస్ ఎలా పరిపాలించిందో వివరించే ప్రయత్నం చేశారు. రాజకీయ తరాల మార్పు అనే అంశాన్ని తెరపైకి తెచ్చారు. సాధారణంగా ఒక రాజకీయ తరం ప్రభావం సుమారు 20 ఏళ్ల పాటు ఉంటుంది. 1977 వరకు కాంగ్రెస్ అదే మాదిరిగా ఈ దేశాన్ని ఏలింది. తరువాత మార్పు కనిపించింది. 2014లో బిజెపి ప్రభంజనం మొదలైంది. అది 20 ఏళ్ల పాటు అంటే 2034 వరకు కొనసాగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు గుప్తా. ప్రస్తుతం దేశ రాజకీయాల్లో బిజెపి ఒక కేంద్ర బిందువుగా మారిందని.. దానిని ఢీకొట్టే స్థాయికి విపక్షాలు చేరుకునేందుకు ఇంకా సమయం పడుతుందని విశ్లేషించారు.

**గుడ్ గవర్నెన్స్ తోనే గుర్తింపు..**

భారతీయ జనతా పార్టీ విజయ పరంపరకు కేవలం భావోద్వేగాలే కారణం కాదని తేల్చి చెప్పారు గుప్తా. ఆ పార్టీ అందిస్తున్న గుడ్ గవర్నెన్స్ ప్రధాన కారణమని చెప్పారు. ఓటర్లు చాలా వరకు పరిణీతి చెందారని.. కేవలం ఉచిత పథకాలు లేదా మతపరమైన అంశాలకు లొంగిపోకుండా పనితీరు ఆధారంగానే ఓటు వేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడానికి మరో ఐదేళ్లు పట్టవచ్చు అని ఆయన అంచనా వేశారు. గతంలో ఆ పార్టీ పాలనాపరమైన లోపాలు, అవినీతి ఆరోపణలు ప్రజల మనసుల్లో ఇంకా బలంగా ఉన్నాయని.. వాటిని చెరిపి వేసే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీకి అవకాశం దక్కే ఛాన్స్ ఉంటుందని అభిప్రాయపడ్డారు. 2029 తర్వాత కాంగ్రెస్ పార్టీ బలపడే అవకాశం ఉన్నట్లు తనదైన శైలిలో విశ్లేషించారు.

# రైతులకు ఆధునిక టెక్నాలజీలను అందించాలి

విశ్వవిద్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు పర్యటించారు. తొలుత మంత్రి గత ఏడాది స్థాపించిన సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్, టెక్నాలజీ ని సందర్శించి ఆధునిక డ్రోన్స్ వినియోగం పై చేస్తున్న పరిశోధన ల గురించి తెలుసుకున్నారు. అదే విధంగా ఇటీవల అభివృద్ధి చేసిన రోబోటిక్స్ మరియు సెన్సర్ బేస్డ్ ప్రయోగశాలని సందర్శించి ఇప్పటికే కొన్ని రోబోలని వ్యవసాయ రంగం లో ఉపయోగించే విధంగా అభివృద్ధి చేసినందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలని మంత్రి అభినందించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి అందించిన ఉపగ్రహ ఆధారిత గణాంకాల గురించి తెలుసుకున్నారు. రాష్ట్రం లోని రైతాంగం యాజమాన్యం పరిధి లో ఉన్న మొత్తం భూమి లో సుమారు 9.3 శాతం భూమి సాగు లో లేదని ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగం గా వ్యవసాయ విశ్వవిద్యాలయం తలపెట్టిన విత్తన వారోత్సవాలు కార్యక్రమాన్ని మంత్రి లాంఛనం గా ప్రారంభించి పది మంది రైతులకు వివిధ పంటలకి చెందిన నాణ్యమైన మూల విత్తనాలని పంపిణీ చేశారు. విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం చాలా అభినందనీయం అని మంత్రి అన్నారు.కొన్ని విత్తన కంపెనీల మాయ మాటలకి మోసపోకుండా రైతులు ఈ నాణ్యమైన విత్తనాలు వినియోగించి తక్కువ ఖర్చు తో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అదే విధంగా రైతులు మార్కెటింగ్ అవకాశాలు ఉన్న పంటలనే సాగు చేయాలని, పంట మార్పిడి విధానాలని అనుసరించాలన్నారు. 60 ఏళ్ల క్రితం ఏర్పాటు అయిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సహా అనేక మంది మహానుభావుల తోడ్పాటు తో దేశం లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని మంత్రివర్యులు అభిప్రాయపడ్డారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తోడ్పాటు తో విశ్వవిద్యాలయం ఇంకా పురోగతి సాధిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు నిరంతరం రైతుల తో మమేకం అయి వారికి కావలసిన పరిష్కారాలు అందించా లన్నారు.

# ఎగరనున్న విమానాలు!

భాగంగా ఏపీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కేటాయించింది కేంద్రం. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం విజయనగరం జిల్లా భోగాపురం లో అంతర్జాతీయ విమానాశ్రయ ఏర్పాటుకు నిర్ణయించింది. అప్పట్లో పౌర విమానయాన శాఖ మంత్రిగా విజయనగరం జిల్లాకు చెందిన పూసపాటి అశోక్ గజపతిరాజు ఉండేవారు. భోగాపురం ప్రాంతంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని నాటి సీఎం చంద్రబాబు భావించారు. స్థల సేకరణ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించారు. శరవేగంగా పనులు కూడా జరిగాయి. అయితే వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత మందగించాయి. 2024 జూన్లో కూటమి అధికారంలోకి రావడం.. ఉత్తరాంధ్రకు చెందిన కింజరాపు రామ్మోహన్ నాయుడు పౌర విమానయాన శాఖను దక్కించుకోవడంతో పనులు మళ్లీ పట్టాలు



ఎక్కాయి. ప్రస్తుతం దాదాపు పనులన్నీ పూర్తయ్యాయి. ఇప్పటికే ట్రయల్ రన్ సైతం సక్సెస్ అయ్యింది. అందుకే జూలై ఐదున ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**జూలై 8 నుంచి రాకపోకలు..**

ఇప్పటివరకు విశాఖ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే ప్రైవేట్ ఎయిర్లైన్స్ జూలై 8 నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగిస్తామంటూ ప్రత్యేక ప్రకటనలు ఇస్తున్నాయి. ఇకనుంచి తమ కార్యకలాపాలు భోగాపురం విమానాశ్రయం నుంచి సాగనున్నాయని చెబుతున్నాయి. నిన్ననే సింగపూర్ ఎయిర్లైన్స్ ఒకటి ఈ విషయాన్ని తన అధికారిక వెబ్సైట్లో పెట్టింది. మరోవైపు తమ సంస్థ ఏజెంట్లకు కూడా సమాచారం ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ విషయంపై ప్రధానమంత్రి కార్యాలయానికి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. జూలై 5 నుంచి 10 తేదీల మధ్య ముహూర్తం ఫిక్స్ చేసినట్లు ప్రచారం నడుస్తోంది. చివరిగా జూలై ఐదున ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి దీనిపై ప్రత్యేక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# రెండో విడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు

ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. కేబినేట్ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ కుమార్లు మీడియాకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ రెండు నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో కొలాం ఆదివాసీలకు ప్రభుత్వం కట్టించిన 28 ఇందిరమ్మ ఇళ్లను జూన్ 1వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించాం. జూన్ 1వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులంతా అక్కడికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొంటాం అని మంత్రి పొంగులేటి తెలిపారు. హైదరాబాద్ మహానగరం క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో అల్పాదాయ వర్గాల వారి కోసం లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ దఫాలుగా చేసిన సర్వేల ప్రకారం 15 వేల కుటుంబాలు గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఆ కుటుంబాల న్నింటికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని క్యాబినెట్ నిర్ణయించింది. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్ల నిధులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఖీఆ÷ూలో చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పాఠశాలలతో పాటు అన్ని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకూ ఉదయం అల్పాహారంతో పాటు పాలు అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని డిసిఎంఎస్‌లను మార్క్ ఫెడ్లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

# ఎన్డీఏలోకి డిఎంకె?!

(మొదటి పేజీ తరువాయి)

ఈ తరుణంలో దేశంలో మిగతా రాజకీయ పక్షాల సాయం తీసుకోవాలని చూస్తోంది. సరిగ్గా ఇదే సమయంలో తమిళ రాజకీయాలు కేంద్రానికి అనుకూలంగా మారాయి.లోక్‌సభ ఎంపీలతో బలంగా ఉన్న డీఎంకేను ఎన్డీఏలోకి ఆహ్వానించాలని కేంద్ర పెద్దలు నిర్ణయం తీసుకున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.

**డీఎంకే ను వీడిన కాంగ్రెస్..**

తమిళనాడులో ఆసక్తికరంగా రాజకీయాలు మారుతున్నాయి. దశాబ్దాల పొత్తు ధర్మాన్ని కాదని కాంగ్రెస్ పార్టీ డీఎంకేకు గుడ్ బై చెప్పింది. విజయ్ నేతృత్వంలోని టీవీ కేకు మద్దతు తెలిపింది. దీనిని వెన్నుపోటు రాజకీయంగా పేర్కొంటున్నారు డీఎంకే అధినేత స్టాలిన్. అందుకే కాంగ్రెస్ పార్టీకి జాతీయస్థాయిలో తగిన బుద్ధి చెప్పాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎన్డీఏలోకి రావాలని వచ్చిన ఆహ్వానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. డీఎంకే కనుక ఎన్డీఏలోకి వస్తే.. బిజెపికి అప్రతిహతమైన బలం లభించనుంది. దక్షిణాదిలో బిజెపికి ఒక శక్తివంతమైన మిత్రపక్షం దొరికినట్లు అవుతుంది.

**అప్పట్లో ఎన్డీఏలోనే కరుణానిధి..**

గతంలో కరుణానిధినేతృత్వంలోని డీఎంకే ఎన్ డి ఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండేది. 1999 నుంచి 2003 వరకు కరుణానిధి ఆధ్వర్యంలో డీఎంకే.. అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా కొనసాగింది. రాజకీయ మనుగడ కోసం బిజెపితో జత కట్టడం మేలని తాజాగా స్టాలిన్ భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని.. సఫలమైతే స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ఎన్డీఏ లో చేరడం ఖాయమని తెలుస్తోంది. అయితే నేరుగా ఎన్డీఏలో చేరడమా? లేకుంటే కేంద్ర ప్రభుత్వానికి బయట నుంచి మద్దతు ఇవ్వడమా? అన్నది ఏదో ఒకటి జరగనుంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో డీఎంకే ఎన్డీఏలో చేరి కేంద్ర మంత్రి పదవులు తీసుకుంటేనే మేలన్న నిర్ణయం పార్టీ వర్గాల నుంచి వినిపిస్తోంది. మరి స్టాలిన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# టిపిసిసి చీఫ్ పదవికి గండం!

కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండే ప్రముఖ టీవీ ఛానల్ తో పాటు సోషల్ మీడియా వేదికగా టిపిసిసి చీఫ్ మార్పుపై కథనాలు వచ్చాయి. పిసిసి అధ్యక్షుడిగా వైఫల్యం చెందారని కథనాలు రావడం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో గందరగోళానికి దారితీసాయి. చివరకు గాంధీ భవన్ వర్గాలను సైతం విస్మయానికి గురిచేసాయి. రేవంత్ రెడ్డి స్పీడును అందుకోవడంలో మహేష్ విఫలమయ్యారు అన్నది ఆ కథనాల సారాంశం. ఈ దుష్ప్రచారం వెనుక సీఎం క్యాంప్ ఆఫీస్ వర్గాలు ఉన్నాయన్నది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల్లో ఒక రకమైన అనుమానం వ్యక్తం అవుతుంది.

**కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నమ్మొద్దు..**

తనపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. శనివారం మీడియాతో మాట్లాడుతూ గట్టిగానే స్పందించారు. నాపై అడ్డగోలు కథనాలు రాస్తే ఎవరూ నమ్మే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. గత 20 నెలలుగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా.. ఇప్పుడు పీసీసీ చీఫ్ గా నా పనితీరు ఏంటో హై కమాండ్కు పార్టీ నేతలకు బాగా తెలిసిన అని చెప్పారు. కొన్ని మీడియా సంస్థలు ప్రత్యేక అజెండాతో పనిచేస్తుంటాయని.. సొంత అభిప్రాయాలతో కథనాలు ప్రచురిస్తుంటాయని.. దానిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. నిరాధారమైన వార్తలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందవద్దని.. సంయమనం పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. అయితే రేవంత్ రెడ్డితో వచ్చిన గ్యాప్ తోనే మహేష్ కుమార్ గౌడ్ ను పక్కనబెట్టబోతున్నారన్నది ఈ ప్రచారం. వాస్తవానికి గతంలో ధర్మపురి శ్రీనివాస్, వైయస్ రాజశేఖర్ రెడ్డి మాదిరిగా ఉంటామని రేవంత్ తో పాటు మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకునేవారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అనుకూల మీడియాలోనే కథనాలు వస్తుండడంతో.. ఆ పార్టీ నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి పెరిగాయి అన్నమాట. చూడాలి మరి ఏం జరుగుతుందో..?

# జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా!

వైయస్సార్ కడప జిల్లా రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యేగా ఆయన ఉన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన రాజీనామా పత్రాన్ని పవన్ కళ్యాణ్ కు అందజేశారు. ఇటీవల తన వ్యక్తిగత అంశాలతో వివాదాల కారణంగా పార్టీ ప్రతిష్టకు భంగం కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాజీనామా పత్రం సమర్పించిన అనంతరం అరవ శ్రీధర్ మీడియాతో మాట్లాడారు. వ్యక్తిగత కారణాలవల్లే విప్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు స్పష్టం చేశారు.



**తీవ్ర లైంగిక వేధింపుల ఆరోపణలు..**

రైల్వే కోడూరు కు చెందిన ఒక మహిళ ప్రభుత్వ ఉద్యోగి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై తీవ్రమైన లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. ఈ వివాదం పై అప్పట్లోనే జనసేన హై కమాండ్ స్పందించింది. విచారణకు గాను ఒక త్రిశక్తి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో అరవ శ్రీధర్ ను విప్ పదవి నుంచి తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ తో అంతర్గత భేటీలో... ఈ మొత్తం వ్యవహారంపై ఆయన అధినేతకు పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చారు. సదరు మహిళా ఉద్యోగితో తనకు పాత పరిచయాలు ఉన్న మాట వాస్తవమేనని.. గత కొంతకాలంగా ఆమె తనను డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు చెప్పినట్లుగా తెలుస్తోంది. కొందరు స్థానిక నేతలతో కలిసి తన రాజకీయ ఎదుగుదలను దెబ్బతీసేందుకు ఈ హనీ ట్రాప్ అన్నారని వివరించారట. ఇందుకు సంబంధించిన కీలక ఆధారాలు, డిజిటల్ డాక్యుమెంట్లను ఆయన పవన్ కళ్యాణ్ ముందు ఉంచినట్లు తెలుస్తోంది. తనపై వచ్చిన ఆరోపణలు తొలగిపోయేంతవరకు అధికారిక పదవుల్లో ఉండడం సంస్థ కాదని భావించి తాను తప్పుకున్నట్లు ఆయన వివరించారు.

**ప్రత్యర్థులకు అస్త్రాలుగా..**

అరవ శ్రీధర్ వ్యవహారం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఆయనపై లైంగిక ఆరోపణలు ప్రత్యర్థులకు రాజకీయ వరంగా మారాయి. సోషల్ మీడియాలో తీవ్ర ట్రోలింగ్ కు కూడా గురయ్యారు. ముఖ్యంగా అరవ శ్రీధర్ పై ఆరోపణలు చేస్తున్న మహిళ వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉందన్న అనుమానాలు ఉన్నాయి. అయితే గతం నుంచి ఆమెతో సంబంధాలు ఉన్నట్లు స్వయంగా అరవ శ్రీధర్ ఒప్పుకున్నారు. కానీ డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేసిన తర్వాతనే ఇది కాస్త వివాదానికి దారితీసింది. గతంలో పార్టీ కార్యవర్గ సమావేశాల్లోనే పవన్ కళ్యాణ్ లీడర్ల వ్యక్తిగత ప్రవర్తన పై తీవ్రంగా హెచ్చరించారు. ఆరోపణలు వచ్చిన వెంటనే పదవుల నుంచి దూరం పెడతానని బలమైన నైతిక సందేశాన్ని ఇప్పుడు ప్రజల్లోకి పంపారు. అరవ శ్రీధర్ ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా చేయడంతో.. మరో ఎమ్మెల్యే కు ఈ చాన్స్ దక్కే అవకాశం ఉంది..




# హరీష్ రావువి పగటి కలలు

**అధికారంలోకి రావడం కల్ల**

**ఫ్యూచటర్ సిటీపై బాధ్యాతారాహిత్య ప్రకటన**

**అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్**

**మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపట్టారు.

# యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

**దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు**

**ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు**

**19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ఏఐ, ఎని వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు. భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

# కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటున్న పోలీసులు

**రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించాయయి**

**మధు అంత్యక్రియల్లో పాల్గొన్న జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట, (క్రైమ్ మిర్రర్):** పోలీసులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని తిరుగుతున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అడ్డాగా మారాయని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్త మధు అంత్యక్రియల్లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచకాలు పెరిగిపోయాయని జగదీశ్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించాయని అన్నారు. ఇప్పటివరకు తమ జిల్లాలో ఇద్దరు కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు శిక్షలు పడేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. 2018లో జరిగిన బీఆర్ఎస్ నాయకుడి హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న మధును కాంగ్రెస్ నాయకులు అనేకసార్లు బెదిరించారని తెలిపారు. ఓ పోలీసు అధికారి స్వయంగా పిలిచి నువ్వు ఎగిరిపోతావని బెదిరించాడని పేర్కొన్నారు. ఈ హత్య పోలీసు అధికారులకు తెలిసే జరిగిందని అన్నారు. అందుకే మధును ముందే పోలీసు అధికారి హెచ్చరించారని చెప్పారు. పోలీసోళ్లు బెదిరిస్తున్నారని చెబితే జాగ్రత్తగా ఉండమని చెప్పానని.. కానీ ఏదో పంచాయతీ ఉందని పిలిచి మధును హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మా కార్యకర్తను హత్య చేసిన నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ గూండాల చేతిలో దారుణమైన హత్యకు గురైన మా కార్యకర్త మధు కుటుంబ పోషణ బాధ్యత, పిల్లల చదువుల బాధ్యత బీఆర్ఎస్ పార్టీనే తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కేసులో ఏ అధికారి తప్పు చేసినా మేము గమనిస్తూనే ఉంటామని తెలిపారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ అధికారి తప్పించుకోలేడని హెచ్చరించారు. ఇలాంటి క్రిమినల్ కేసులు పదేండ్ల తర్వాత కూడా ఓపెన్ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. తప్పు చేస్తే ఐజీ, డీజీ స్థాయి అధికారులను కూడా వదిలేది లేదని స్పష్టం చేశారు. అది దృష్టిలో పెట్టుకొని పోలీస్ అధికారులు విచారణ చేయాలని సూచించారు.

# ఫ్యూచర్ సిటీని అడ్డుకోవడం ..

**అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే.. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. రెండున్నరేళ్లలో ఇండ్లు కూల్చడమే కానీ.. అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకోవడం అంటే మీ అక్రమార్క ప్రణాళికను అడ్డుకోవడమే అని అన్నారు. ఫార్మాసిటీని కొనసాగిస్తామని కోర్టుకు ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. ఫార్మా సిటీ కోసం మాత్రమే రైతులు భూములు ఇచ్చారని దేశపతి శ్రీనివాస్ తెలిపారు. మీ భూదందాల కోసం రైతులు భూములు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఫార్మాసిటీని రద్దు చేసిన భూములు తిరిగి ఇచ్చేస్తామని గతంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదా అని ప్రశ్నించారు. మీ స్వార్థ ప్రయోజనాల కోసం ఫార్మాసిటీ భూముల్ని మళ్లిస్తారా అని మండిపడ్డారు. మీ విధ్వంసాన్ని చక్కదిద్దే బాధ్యత మాపై ఉందని వ్యాఖ్యానించారు.

# 25 నుంచి 'రైతు గోస- భాజపా భరోసా'

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఈ నెల 25 నుంచి 'రైతు గోస- భాజపా భరోసా' పేరిట పోరుబాట నిర్వహించేందుకు భాజపా సిద్ధమవుతోంది. తొలిరోజు తాండూరులో.. రెండో రోజు గజ్వేల్, భువనగిరి, వరంగల్‌లో.. మూడో రోజు భూపాలపల్లి, కాటారం, మంథని, పెద్దపల్లిలో పోరుబాట నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన తెలపనున్నారు. రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకోనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనుగోలు కేంద్రాల వద్ద ఉండనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో పోరుబాట కొనసాగనుంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్ ఇందులో పాల్గొననున్నారు.

# తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్

**యాప్ రూపొందించినట్లు సజ్జన్నార్ వెల్లడి**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశంలోనే తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్ 'ఎఐ కాప్‌రైటర్' యాప్‌ను హైదరాబాద్ సిపి సజ్జనార్ శనివారం ఆవిష్కరించారు. దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పిడిఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందన్నారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని తెలిపారు. భాష న్యాయానికి అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతో ఎఐను వినియోగిస్తున్నట్లు వివరించారు. తొలుత హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్‌స్టేషన్లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎఫ్ఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు.



# రైతులు విద్యుత్ మోటర్లను భద్రపరుచుకోవాలి

**వ్యవసాయ దారులకు నేరేడుచెర్ల పోలీసుల విజ్ఞప్తి**

**వరి కొయ్యలు, వ్యవసాయ వ్యర్థాలను కాల్చితే చట్టపర చర్యలు**

**నేరేడుచర్ల మండల ఎస్ఐ సైదిరెడ్డి**

**క్రైమ్ మిర్రర్ , నేరేడుచర్ల :** రైతులు విద్యుత్ మోటర్లను భద్రపరుచుకోవాలనీ,పస్తుతం ఎండాకాలం కావటం వలన ఎవరైనా రైతులు, తమ యొక్క వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ మోటార్ లు ఉంచినట్లైతే, అవి దొంగతనము జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున, ఇట్టి విషయాన్ని గమనించి రైతులు తమ విద్యుత్ మోటార్ లను భద్రపరుచుకోగలరనీ మండల ఎస్ఐ సైదిరెడ్డి రైతులకు సూచించారు.అలాగే పొలాల్లో వరి కొయ్యలు, వ్యవసాయ వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల భూసారం తగ్గిపోవడమే కాకుండా, విద్యుత్ మోటార్లు, గడ్డివాములు దగ్ధమై రైతులకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుంది. వడగాల్పుల కారణంగా మంటలు వేగంగా వ్యాపించే ప్రమాదం ఉన్నది, కనుక పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించాలి, ఎవరైనా ఇట్టి నిబంధలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు.

# అవగాహన లేకుండా పొంగులేటి ఆరోపణలు

**రియల్ మాఫియా చేతుల్లో మంత్రి**

**ఫ్యూచర్ సిటీ అక్రమాలకు అడ్డా అన్న దాసోజు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన అహంకారపూరిత, అవహేళన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర గానీ, ఇక్కడి ప్రగతి ప్రస్థానం గానీ తెలియని పొంగులేటి.. ఒక బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి నిస్సిగ్గుగా, చిల్లర జ్యోతిష్యాలు చెప్పడం హాస్యాస్పదమని మండిపడ్డారు. మా పొలిటికల్ ఫ్యూచర్ గురించి మాట్లాడే నైతిక అర్హత నీకెక్కడిది పొంగులేటి అని మండిపడ్డారు. సలు నీ ఫ్యూచర్ ఏంటో నీకు తెలుసా.. త్వరలోనే మీ అవినీతి లీలలన్నీ బట్టబయలై, జైలు ఊచలు లెక్కబెట్టడమే నీ ఫ్యూచర్ అని వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన తాత్కాలిక అవినీతి సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. నువ్వు చేస్తున్న అక్రమాలు, వెనుక ఉండి నడిపిస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా దందాలకు.. నీ ఫ్యూచర్ మరో రెండేళ్లు దాటితే చర్లపల్లి జైల్లోనే ఉంటుంది. రాసి పెట్టుకో అని హెచ్చరించారు. పదేళ్లలో ఒక్క మెట్రో స్టేషన్ కూడా కట్టలేదని బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడానికి సిగ్గుండాలని అన్నారు. అసలు కళ్ళు ఉండి చూస్తున్నావా, లేక అధికార అహంకారంతో కళ్ళు పూర్తిగా మూసుకుపోయాయా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయి మెట్రో ప్రాజెక్టును తెచ్చి, రికార్డు సమయంలో ఫేజ్-1 పూర్తి చేసి చూపించింది నాటి కేసీఆర్ ప్రభుత్వం అని గుర్తుచేశారు. హైటెక్ సిటీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో ఫేజ్-2 కి సంబంధించిన అన్ని ప్రణాళికలు, రూట్ మ్యాప్‌లను సిద్ధం చేస్తే.. ఈరోజు అధికారంలోకి వచ్చిన మీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ కాదు.. అది 'ఫేక్' సిటీ.. ల్యాండ్ మాఫియా అడ్డా అని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ప్రపంచ దేశాలు మెచ్చేలా, ఉపాధి కల్పనే ధ్యేయంగా నాడు కేసీఆర్ తెచ్చిన గ్రీన్ ఫీల్డ్ ఫార్మా సిటీని రద్దు చేసి.. ఈరోజు 'ఫ్యూచర్ సిటీ' అనే రంగుల ప్రపంచం పేరుతో మీరు చేస్తోంది ఏంటని ప్రశ్నించారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేద ప్రజల, గిరిజనుల, రైతుల నోళ్లు కొట్టి వారి భూములను అక్రమంగా లాక్కోవడమే మీ ఫ్యూచర్ సిటీ వ్యూహమా? అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ ముసుగులో వేల కోట్ల రూపాయల అవినీతికి, ల్యాండ్ పూలింగ్ స్కామ్‌లకు తెరలేపారని అన్నారు. నాదర్‌గుల్, లగచర్లలో రైతులను బెదిరించి, వారిపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయించి, వారిని వేధిస్తున్న మీ నిరంకుశత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని అన్నారు. మీ భూ కబ్జాలు, మీ ఊఎఒ÷ఖ పాలసీ పేరుమీద ఇండస్ట్రియల్ మాఫియా దందాలన్నీ త్వరలోనే ఆధారాలతో సహా బట్టబయలు చేస్తామని హెచ్చరించారు.




క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4

ఆదివారం

24-5-2026

# దేవుడు ఒక్కడే... మరి ఈ ద్వేషం ఎవరి కోసం?

**ఈ దేశం అనేక మతాలకు, అనేక నమ్మకాలకు, అనేక వైవిధ్యభరితమైన సంస్కృతులకు ఒక అందమైన నిలయం. ఇక్కడ ఒక హిందువును అడిగితే "భగవంతుడు ఒక్కడే" అని పరమ సత్యాన్ని పలుకుతాడు. ఒక ముస్లిం సహోదరుడిని అడిగితే "అల్లాహ్ వహీదుడు ఆయనే ఏకైక దేవుడు" అంటాడు. ఒక క్రైస్తవుడిని పలకరిస్తే God is ౦అవ" అని విశ్వాసంతో చెబుతాడు. సిక్కు సోదరుడిని అడిగితే "ఏక్ ఓంకార్ ఆ పరమాత్మ ఒక్కడే" అని కీర్తిస్తాడు. జైనుడు, బౌద్ధుడు, పార్సీ ఇలా ఈ పుణ్యభూమిపై నివసించే ఏ ఒక్కరిని అడిగినా సరే, అందరి అంతరాత్మల నుండి వచ్చేది ఒకే ఒక్క నినాదం.**

అది "దేవుడు ఒక్కడే" అని.కానీ, ఇంతటి మహోన్నతమైన సత్యాన్ని అంగీకరించే మనుషులు, ఆ తర్వాతి క్షణంలోనే ఎందుకు అంతగా మారిపోతున్నారు? ఏ చేతులతోనైతే దేవుడికి నమస్కరిస్తారో, అవే చేతులతో తోటి మనుషులపై ఎందుకు రాళ్ళు విసురుతున్నారు? ఏ నోటితోనైతే శాంతి మంత్రాలు పఠిస్తారో, అదే నోటితో పొరుగువాడి ఇళ్లకు ఎందుకు నిప్పులు పెడుతున్నారు? తరతరాలుగా కలిసిమెలిసి బతుకుతున్న పొరుగువాడిని రాత్రికి రాత్రే ఒక పరమ శత్రువుగా ఎలా చూడగలుగుతున్నారు? ఈ భయంకరమైన వైరుధ్యాన్ని చూసినప్పుడు మనసులో ఒక ప్రశ్న చాలా తీవ్రంగా, వేదనతో మెదులుతుంది. దేవుడు ఒక్కడే అని నోటితో పదే పదే చెప్పే మీరు, కేవలం మతం వేరైనంత మాత్రాన పొరుగు మతస్తుడిని ఎందుకు అంతగా ద్వేషిస్తున్నారు? ఆ తిట్లు, ఆ అసహనం, ఆ రక్తం ఏరులై పారే హింస ఇవన్నీ మీరు నమ్మే ఆ ఒక్క దేవుడికి నిజంగా నచ్చుతాయా? ఏ దేవుడైనా తన బిడ్డలు ఒకరినొకరు చంపుకోవాలని కోరుకుంటాడా?ప్రతి మతం పుట్టుక వెనుక ఒక గొప్ప ఆశయం, ఒక పవిత్రమైన కారణం ఉన్నాయి. మానవజాతిని అజ్ఞానమనే చీకటి నుండి జ్ఞానమనే వెలుతురు వైపు నడిపించడానికి మతాలు ఆవిర్భవించాయి. మనిషిలోని క్రూరత్వాన్ని తుడిచిపెట్టి కరుణను నింపడానికి, స్వార్థంతో బతికే వాడిని సేవ వైపు మళ్ళించడానికి మహానుభావులు మతాలను స్థాపించారు. ప్రపంచంలోని ఏ పవిత్ర మత గ్రంథమూ ఇతర మతస్తులను ద్వేషించు, వారిని నాశనం చేయి అని ఎక్కడా చెప్పలేదు. ఏ ప్రవక్తా, ఏ గురువూ కూడా మీ పక్కనున్న అమాయకుల ఇళ్లను తగలబెట్టండి అని బోధించలేదు.భగవద్గీత బోధన "సర్వభూతహితే రతాః" అంటే ప్రపంచంలోని అన్ని జీవుల మేలు కోరేవాడే, అందరినీ ప్రేమించేవాడే నిజమైన భక్తుడు.పవిత్ర ఖురాన్ సందేశం దేవుడిని "రహీం, రహ్మాన్" అంటే పరమ దయాళువు, అత్యంత కనికరమున్నవాడు అని వర్ణించింది. మరి ఆ దేవుడిని పూజించే సేవకులు కనికరం లేకుండా క్రూరులుగా ఎలా మారగలరు?పరిశుద్ధ బైబిల్ సూక్తి "హాశీజవ ్ష్రఎ అవఅస్త్రష్రఎశీబతీ ఖం ్ష్రఎంవశ్రీట" నీ పొరుగువాడిని నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్టే ప్రేమించు అని బోధించింది.గురు గ్రంథ్ సాహిబ్ ప్రార్థన "సర్బత్ దా భలా" ప్రపంచంలో ఉన్న మానవులందరికీ, సమస్త జీవులకు ఎల్లప్పుడూ మేలు జరగాలి అని ఆకాంక్షించింది.

ఒక్కసారి ప్రశాంతంగా ఆలోచించండి. ప్రతి గ్రంథమూ కేవలం నిరుపమానమైన ప్రేమను మాత్రమే బోధిస్తోంది. ప్రతి ప్రవక్తా సహనాన్ని, ఓర్పును మాత్రమే నేర్పారు. మరి అలాంటప్పుడు, అదే మతాల పేరిట ఈ సమాజంలో జరుగుతున్న ఘోరమైన హింస, విద్వేషాలు ఎక్కడ నుండి వస్తున్నాయి? ఇవి మతం నేర్పినవా, లేక మనిషి తన స్వార్థం కోసం సృష్టించుకున్నవా?వాస్తవానికి మతఘర్షణ అనేది దేవుడి ఆదేశం ఎంతమాత్రం కాదు. అది కేవలం అధికారం కోసం, ఆస్తి కోసం, రాజకీయ లబ్ధి కోసం మనిషి స్వయంగా సృష్టించుకున్న ఒక భయంకరమైన ఆయుధం. ఒకసారి చరిత్రను వెనక్కి తిరగేసి చూస్తే మనకు ఒక చేదు నిజం స్పష్టంగా కనిపిస్తుంది. చరిత్రలో జరిగిన మతఘర్షణలు చాలావరకు స్వార్థపరులైన రాజులు, జమీందారులు, ఆధునిక రాజకీయనాయకులు తమ సొంత ప్రయోజనాల కోసం రగిల్చినవే. ఏ పాపమూ తెలియని సాధారణ ప్రజలు ఎప్పుడూ ఆ రాజకీయ నిప్పుల్లో అమాయకంగా కాలిపోయినవారే.



ఈ దేశంలో హిందువు-ముస్లిం అల్లర్లు లేదా మరే ఇతర మత కలహాలు జరిగినప్పుడు ప్రతిసారీ ఒకే విషయం పునరావృతమవుతుంది. నిప్పు పెట్టిన సూత్రధారులు ఎక్కడో ఏసీ గదుల్లో, అత్యంత సురక్షితంగా ఉంటారు. కానీ, ఆ మంటల్లో కాలి బూడిదయ్యేది మాత్రం పక్కపక్క ఇళ్లలో నివసిస్తూ, ఒకే బావి నీళ్ళు తాగి, ఒకే దుకాణంలో నిత్యసరుకులు కొనుగోలు చేస్తూ, ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకున్న అమాయక పొరుగువారే. ఆ కాలిన ఇళ్ల నుండి వచ్చే దట్టమైన పొగ, ఆ వాసన మసీదు గోడలకు, గుడి గోపురాలకు సమానంగా అంటుకుంటుంది. ఆ మంటల్లో ఏ దేవుడూ లేడు అక్కడ ఉన్నదల్లా కేవలం మనిషి యొక్క అపరిమితమైన స్వార్థం, క్రూరత్వం మాత్రమే. మనం నిత్యం పలికే "దేవుడు ఒక్కడే" అనే మాట వెనుక ఎంతో లోతైన తత్వం దాగి ఉంది. దేవుడు ఒక్కడే అంటే ఆ దేవుడు కేవలం నీకు మాత్రమే సొంతం కాదు. నీ పక్కనున్న పొరుగువాడి దేవుడు కూడా ఆయనే. నువ్వు శత్రువుగా భావిస్తున్న వ్యక్తి ఏ దేవుడిని వేడుకుంటున్నాడో, ఆ దేవుడు కూడా ఆయనే.అంటే, నువ్వు మనస్ఫూర్తిగా "దేవుడు ఒక్కడే" అని నమ్ముతున్నావంటే నీ ప్రేమ కేవలం నీ మతానికి చెందిన వారిపై మాత్రమే చూపించి ఆగకూడదు. ఎందుకంటే ఆ ఒక్క దేవుడి సృష్టిలో భాగమే ఈ చరాచర జగత్తు. హిందువైనా, ముస్లిమైనా, క్రైస్తవుడైనా, సిక్కు అయినా అందరూ ఆ ఒకే ఒక్క పరమాత్మ యొక్క బిడ్డలే. ఆ ఉదాత్తమైన నమ్మకం గనుక ఒకసారి మనిషి మనస్సులో బలంగా నాటుకుంటే పొరుగు మతస్తుడిపై ద్వేషం పెంచుకోవడం అస్సలు సాధ్యమేనా?ఈ రోజుల్లో మనం వేసుకోవాల్సిన అత్యంత ముఖ్యమైన ప్రశ్న ఇది. మనం నిత్యం ఏ టెలివిజన్ ఛానళ్ళు చూస్తున్నాం? సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు ఫాలో అవుతున్నాం? ఏ నాయకుడి విద్వేషపూరిత మాటలకు చప్పట్లు కొడుతున్నాం? ఈ ప్రశ్నలు ఒక్కసారి మనల్ని మనం వేసుకుంటే అసలు నిజం అర్థమవుతుంది. ద్వేషం అనేది దేవుడి నుండి లేదా మత గ్రంథాల నుండి రావడం లేదు. అది బాధ్యతారహితమైన మీడియా ద్వారా, స్వార్థ రాజకీయాల ద్వారా, ఒకరిపై ఒకరికి పెంచే అపోహల ద్వారా మన మనసుల్లోకి విషంలా ప్రవేశిస్తోంది.ఒక చిన్న పిల్లవాడు పుట్టినప్పుడు అతనికి మతం అంటే ఏంటో తెలియదు, మతఘర్షణల అసహ్యం అస్సలు తెలియదు. వాడు పక్కింటి పిల్లాడితో ఎంతో ఆనందంగా ఆడుకుంటాడు. ఆ సమయంలో వాడు ఎదుటి పిల్లాడు హిందువా, ముస్లిమా అని ఎప్పుడూ అడగడు. కానీ వాడు పెద్దయ్యేకొద్దీ అతని చుట్టూ ఉన్న పెద్దలు, సమాజం, స్వార్థ నాయకులు, రేటింగ్స్ కోసం ప్రాకులాడే కొన్ని మీడియా సంస్థలు అతని పసి మనస్సులో మెల్లగా విషపు విత్తనాలు నాటుతాయి. వాళ్ళు మనవాళ్ళు కాదు, వాళ్ళు మనకు శత్రువులు అని నిరంతరం నూరిపోస్తాయి. దాంతో ఆ పసిమనసు క్రమంగా కలుషితమై, సమాజంపై ద్వేషాన్ని పెంచుకుంటుంది. ఇది కేవలం ఒక తరం చేస్తున్న నేరం కాదు, ఇది తరతరాలుగా అమాయక మనస్సులపై చేస్తున్న మానసిక హింస.ప్రతి మతంలోనూ సహనానికి, విశ్వజనీనమైన ప్రేమకు సంబంధించిన అద్భుతమైన బోధనలు అపారంగా ఉన్నాయి. కానీ దురదృష్టవశాత్తూ మనం ఆ పుస్తకాలను విజ్ఞానంతో, విచక్షణతో చదవడం లేదు. కేవలం పైపైన పూజలు, నమాజులు, ప్రార్థనలు, ఊరేగింపులు మాత్రమే చేస్తూ, ఆ మతానికి అసలైన ప్రాణాధారమైన ప్రేమను పూర్తిగా మరిచిపోతున్నాం.రామాయణంలో శ్రీరాముడు తన శత్రువైన రావణుడి తమ్ముడు విభీషణుడిని సైతం ఆదరించి శరణు ఇచ్చాడు. ఆ గొప్ప శరణాగతి, కరుణా తత్వం హిందూ ధర్మంలో ఉంది. ప్రవక్త ముహమ్మద్ మక్కా విజయం సాధించినప్పుడు, గతంలో తనను, తన అనుచరులను తీవ్రంగా హింసించిన శత్రువులను కూడా ఎంతో ఉదారంగా క్షమించారు ఆ మహోన్నత క్షమా గుణం ఇస్లాంలో ఉంది. యేసుక్రీస్తు శిలువపై మరణయాతన అనుభవిస్తున్న సమయంలో కూడా, తనను హింసిస్తున్న వారిని చూసి తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు, వీరిని క్షమించుము అని ప్రార్థించారు ఆ అసమానమైన క్షమా తత్వం క్రైస్తవంలో ఉంది.ఈ బోధనలన్నీ మనకు తెలుసు, పుస్తకాల్లో చదువుకున్నాం. కానీ సమాజంలో ఎవరో ఒకరు రాళ్ళు విసిరినప్పుడు, లేదా ఒక చిన్న గొడవ జరిగినప్పుడు ఆ ఉద్రిక్తపు క్షణంలో ఈ శాంతి బోధనలు మనకు ఎందుకు గుర్తుకు రావు? ఎందుకు మనలోని విచక్షణ అంత సులభంగా నశించిపోతుంది?దేశంలో మతఘర్షణలు పూర్తిగా ఆగాలంటే కేవలం ప్రభుత్వాలను నిందించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. మీడియాను మాత్రమే తిట్టడం వల్ల మార్పు రాదు. అసలైన మార్పు మొదట మనతోనే, మన ఆలోచనలతోనే ప్రారంభం కావాలి.మన పొరుగింటివాడు వేరే మతానికి చెందినవాడైనప్పుడు అతన్ని ఒక మతస్థుడిగా చూసే కంటే ముందు ఒక తోటి మనిషిగా చూడటం నేర్చుకుందాం. అతనికి ఏదైనా కష్టం లేదా ఇబ్బంది వచ్చినప్పుడు ముందుండి సహాయం చేద్దాం. వారి పండుగలు వచ్చినప్పుడు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేద్దాం. అతని దుఃఖంలో తోడుగా ఉంటూ భుజం అందిద్దాం. సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ చిన్న చిన్న మానవీయ చర్యలు చేపడితే, ఒకరికొకరు అండగా నిలబడితే విద్వేషపు శక్తులు ఎంత ప్రయత్నించినా మతఘర్షణలు రాజుకునే అవకాశమే ఉండదు. ఒక పెద్ద జ్వాలను రగిల్చాలంటే దానికి ఇంధనం కావాలి. మనమే ఆ విద్వేషానికి ఇంధనం కాకుండా జాగ్రత్తపడితే మతఘర్షణ అనే నిప్పుకు ఆజ్యం అందక అది దానంతట అదే సమసిపోతుంది.నువ్వు ఏ పేరుతో ఆ పరమాత్మను పిలిచినా రాముడు అన్నా, అల్లాహ్ అన్నా, జీసస్ అన్నా, వాహేగురు అన్నా ఆ శక్తీ, ఆ దేవుడు ఒక్కరే. నువ్వు భక్తితో చేసే ప్రార్థనను ఏ దేవుడైతే వింటున్నాడో, అదే దేవుడు నీ పక్కనున్న పొరుగువాడి ఆర్తనాదాన్ని, ప్రార్థనను కూడా అంతే శ్రద్ధగా వింటున్నాడు.నువ్వు కోపంతో పొరుగువాడి ఇంటికి నిప్పు పెట్టినప్పుడు ఆ పైవాడు నిన్ను చూస్తూనే ఉన్నాడు. అదే నువ్వు ప్రేమతో పొరుగువాడికి సహాయం చేసినప్పుడు ఆ దేవుడు నిన్ను చూసి సంతోషిస్తున్నాడు. ఇందులో ఏది అతనికి ఇష్టమైన పని అని తెలుసుకోవడానికి మనకు ఏ పెద్ద మతగ్రంథాలూ అవసరం లేదు. మన మనస్సాక్షిని ఒక్క నిమిషం అడిగితే అది స్పష్టంగా చెబుతుంది.మన భారతదేశం వైవిధ్యంలో ఏకత్వాన్ని చాటే ఎంతో అందమైన దేశం. అనేక మతాలు, అనేక భాషలు, అనేక సంస్కృతులు ఇవన్నీ ఉన్నప్పటికీ మనమంతా ఒకే జాతిగా కలిసిమెలిసి జీవించడంలోనే ఈ దేశపు అసలైన గొప్పతనం దాగి ఉంది. ఆ అమూల్యమైన గొప్పతనాన్ని మనం భవిష్యత్తు తరాల కోసం కాపాడుకోవాలంటే మతాన్ని తోటి మనిషిని ప్రేమించడానికి, ఆదరించడానికి మాత్రమే ఉపయోగించాలి. అంతేకానీ, సమాజంలో ద్వేషాన్ని పెంచడానికి, గోడలు కట్టడానికి కాదు.దేవుడు ఒక్కడే అయినప్పుడు, మనమందరం ఆ ఒక్క దేవుడి బిడ్డలమే అవుతాము. ఒకే కుటుంబంలో అన్నదమ్ముల మధ్య కొన్ని చిన్న చిన్న ఘర్షణలు, అభిప్రాయభేదాలు రావడం సహజం కానీ ఆ కారణంతో ఒకరి ఇంటికి మరొకరు నిప్పు పెట్టుకోరు కదా! ఈ ఒక్క పరమ సత్యాన్ని గనుక ప్రతి ఒక్కరూ తమ గుండెల్లో బలంగా నాటుకుంటే ఈ పుణ్యభూమిపై మతఘర్షణలకు తావే ఉండదు. ఆ ప్రశాంతమైన, సుఖసంతోషాలతో కూడిన రోజు కోసమే మనమందరం బాధ్యత గల పౌరులుగా ఎదురుచూస్తూ, మన వంతు ప్రయత్నం చేద్దాం.మతం అనేది మనిషి జీవితాన్ని వెలిగించే ఒక పవిత్రమైన వెలుతురు అయితే ఆ వెలుతురును సమాజంలో ద్వేషాన్ని రగల్చడానికి ఉపయోగించడం అంటే, చేతిలో దీపం పట్టుకుని తన సొంత ఇంటికే నిప్పు పెట్టుకోవడం వంటిదే అవుతుంది.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# విషవాయువుల గుప్పిట్లో హైదరాబాద్: నిశ్శబ్దంగా ముంచుకొస్తున్న ముప్పు

హైదరాబాద్ ఒకప్పుడు నిజాంల కాలపు వైభవంతో, చల్లని గాలులతో, సుందరమైన చెరువులతో "సిటీ ఆఫ్ పెర్ల్స్" అని పిలవబడిన ఈ మహానగరం, నేడు నిశ్శబ్దంగా కాలుష్య కాసారం గా మారుతోందా? అవుననే అంటున్నాయి ప్రస్తుత పరిస్థితులు. నేడు సామాన్య పౌరుడు రోడ్డుపైకి వస్తే ముక్కుకు మాస్క్ లేకుండా ప్రయాణించలేని పరిస్థితి. రోజు రోజుకూ విస్తరిస్తున్న పారిశ్రామికీకరణ, ఆకాశాన్ని తాకుతున్న బహుళ అంతస్తుల నిర్మాణ కార్యకలాపాలు, వీధుల్లో అడ్డూఅదుపూ లేకుండా పెరుగుతున్న వాహనాల సంఖ్య ఈ మూడు రక్కసుల కలయికతో భాగ్యనగరపు ఆకాశం క్రమంగా తన నీలి రంగును కోల్పోయి నల్లటి పొగ చుట్టగా మారుతోంది.గత ఐదేళ్ళ కాలంలో హైదరాబాద్‌లోని వాయు నాణ్యత సూచిక (ూఅతీ ఉబ్శ్రీఱ్‌వ ×అఎవఞ --- ూాఱ×) ఏకంగా 35 నుండి 40 శాతం మేరకు ఘోరంగా దిగజారిందని శాస్త్రీయ అధ్యయనాలు, పర్యావరణ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇది కేవలం అంకెల ఆట కాదు, నగరవాసుల ఆయుష్షును హరిస్తున్న ఒక నిశ్శబ్ద మహమ్మారి. ఈ ప్రత్యేక పరిశోధనాత్మక నివేదిక మన నగరానికి పట్టిన ఈ పర్యావరణ గ్రహణం యొక్క తీవ్రతను, దాని వెనుక ఉన్న అసలు కారణాలను మరియు దీని నుండి మనల్ని మనం రక్షించుకునే అత్యవసర పరిష్కార మార్గాలను లోతుగా విశ్లేషిస్తోంది.మనం పీల్చే ప్రతి శ్వాసలోనూ ఒక నయా రోగం దాగి ఉంది ఇది ఈ నగరం మనకు విన్పిస్తున్న అత్యంత భయంకరమైన పర్యావరణ హెచ్చరిక.

**కాలుష్యం యొక్క మూలకారణాలు: నిశ్శబ్దంగా ముంచుకొస్తున్న ముప్పు:** హైదరాబాద్ మహానగరంలో గాలి ఇంతలా విషపూరితం కావడానికి అనేక మానవ తప్పిదాలు, ప్రణాళిక లేని నగర విస్తరణ ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. నిపుణుల విశ్లేషణ ప్రకారం ఈ క్రింది రంగాలు నగర వాతావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. నగరంలో నమోదైన మోటారు వాహనాల సంఖ్య 2019 లో దాదాపు 55 లక్షలుగా ఉండేది. కానీ 2025 నాటికి అది అమాంతం 90 లక్షలకు పైగా చేరుకుంది. అంటే కేవలం కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే 64 శాతం వాహనాలు పెరిగాయి. నగర రోడ్లపై తిరుగుతున్న పాత మోడల్ డీజిల్ ఇంజన్లు, కాలం చెల్లిన ద్విచక్ర వాహనాలు నిరంతరం విడుదల చేసే నల్లటి పొగ వల్ల 'పీఎం 2.5' (ూవీ 2.5) అనే సూక్ష్మ ధూళి కణాలు గాలిలో విపరీతంగా కలిసిపోతున్నాయి. ఇవి ఎంత సూక్ష్మంగా ఉంటాయంటే, మన ముక్కులోని వడపోత వ్యవస్థను దాటుకుని నేరుగా ఊపిరితిత్తుల్లోకి, అక్కడి నుండి రక్తంలోకి ప్రవేశిస్తాయి. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక ప్రాంతాలలో (బీడీఎల్, జీడిమెట్ల, పటాన్‌చెరు వంటి చోట్ల) మూడు వందలకు పైగా భారీ, మధ్య తరహా పరిశ్రమలు నిత్యం నడుస్తున్నాయి. ఇందులో సిమెంట్ పరిశ్రమలు, రసాయన ఫ్యాక్టరీలు మరియు నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఇటుక బట్టీలు ఉన్నాయి. వీటి చిమ్నీల నుండి నిరంతరం వెలువడే కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, మరియు నైట్రోజన్ ఆక్సైడ్ వంటి ప్రాణాంతక వాయువులు నగర గాలిని రసాయనమయం చేస్తున్నాయి. ఔటర్ రింగ్ రోడ్ (ORR) మరియు హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలలో నిరంతరం జరుగుతున్న ఫ్లైఓవర్లు, స్కైస్క్రాపర్స్ నిర్మాణ పనుల వల్ల టన్నుల కొద్దీ సిమెంట్, ఇసుక, గ్రానైట్ ధూళి గాలిలో కలుస్తోంది. నిర్మాణ స్థలాలలో కనీస పర్యావరణ నియమాలు పాటించకపోవడం వల్ల ఈ ధూళి స్థానిక ూాఱ× స్థాయులను ప్రమాదకరమైన స్థాయికి నెడుతోంది.

ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాలు: శ్వాస నిలవడం కష్టమేనా?

వాయు కాలుష్యం అనేది కేవలం చెట్లకు, గాలికో పరిమితమైన సమస్య కాదు; ఇది నేరుగా మన ఇంట్లోని పసిపిల్లలు, ముసలివారి ప్రాణాలతో ముడిపడి ఉన్న ఆరోగ్య సంక్షోభం. హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రుల (నిమ్స్, యశోద, అపోలో) అంతర్గత డేటా ప్రకారం, గత నాలుగేళ్లలో శ్వాసకోశ సంబంధిత సమస్యలతో (Severe Respiratory Illness) ఓపీడీకి వచ్చే రోగుల సంఖ్య ఏకంగా 48 శాతం పెరిగింది.ముఖ్యంగా ఆస్తమా, బ్రాంకైటిస్, మరియు జ్యూరాణ (క్రోనిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) ఉన్న రోగులు శీతాకాలం వస్తే ఇల్లు దాటలేని పరిస్థితి ఏర్పడుతోంది. నగరంలోని పాఠశాల విద్యార్థులపై జరిగిన ఒక తాజా సర్వే ప్రకారం, కాలుష్య గాలి పీల్చడం వల్ల పిల్లల ఊపిరితిత్తుల పూర్తి వికాసం చిన్న వయసులోనే ఆగిపోతోంది. దీనివల్ల వారిలో శారీరక ఎదుగుదల లోపించడమే కాకుండా, మెదడుకు ఆక్సిజన్ సరఫరా తగ్గి ఏకాగ్రత లోపించడం, మేధో శక్తి క్షీణించడం వంటి భయంకరమైన మానసిక మార్పులు కనిపిస్తున్నాయి.మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, గర్భవతులైన మహిళలు ఈ విషపూరిత గాలిని పీల్చడం వల్ల గర్భస్థ శిశువులపై తీవ్ర ప్రభావం పడుతోంది. నగరంలో అకాల ప్రసవాలు (Premature Births) మరియు పుట్టే పిల్లలు తక్కువ బరువుతో (Low Birth Weight) పుట్టడం వంటి కేసులు గత మూడేళ్లలో గణనీయంగా పెరిగాయని గైనకాలజిస్టు హెచ్చరిస్తున్నారు. గాలిలోని టాక్సిన్స్ గుండె జమల రక్తనాళాలను గట్టిపడేలా చేసి, యువకులలో సైతం సడన్ హార్ట్ ఎటాక్స్‌కు దారితీస్తున్నాయి.

హైదరాబాద్ హరితం ఏమైంది? తోటల నగరం నుండి కాంక్రీట్ జంగిల్ వరకు: ఒకప్పుడు ఈ నగరానికి బాగ్‌నగర్ లేదా తోటల నగరం అని పేరుండేది. ఇక్కడి రోడ్లకు ఇరువైపులా వందల సంవత్సరాల నాటి చింత చెట్లు, మర్రి చెట్లు దట్టమైన నీడను, స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను ఇచ్చేవి. కానీ అభివృద్ధి పేరిట జరిగిన విధ్వంసంలో గత పదేళ్లలోనే దాదాపు 40 వేలకు పైగా పెద్ద చెట్లను మనం నరికివేసాము. రహదారుల విస్తరణ, మెట్రో రైలు ప్రాజెక్టులు, ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం పచ్చని చెట్లను యథేచ్ఛగా కూల్చివేశారు. ఫలితంగా, నగరం ఒక వేడిని పుట్టించే "కాంక్రీట్ జంగిల్" (ఖతీఙఅ ఎమ్ఫ్ ×ంశ్రీఖఅం) లా మారిపోయింది.కేవలం గాలి మాత్రమే కాదు, నగరానికి గుండెకాయ లాంటి హుస్సేన్ సాగర్ సరస్సు, జీవనది అయిన మూసీ నది నేడు పూర్తిగా రసాయన వ్యర్థాలతో నిండిపోయాయి. పారిశ్రామిక రసాయనాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, శుద్ధి చేయని మురుగునీరు నేరుగా జలవనరులలో కలవడం వల్ల నగర భూగర్భ జలాలు కూడా విషపూరితంగా మారుతున్నాయి. నీటి కాలుష్యం పెరగడం వల్ల స్థానిక జీవవైవిధ్యం, పక్షులు, సహజ పర్యావరణ వ్యవస్థ పూర్తిగా కనుమరుగవుతున్నాయి

**ప్రభుత్వ చర్యలు --- క్షేత్రస్థాయిలో సరిపోతున్నాయా?**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (+ఎవీజ), తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (ట్రూజదీ) తాము కాలుష్య నివారణకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని ప్రచారం చేస్తున్నప్పటికీ, అవి క్షేత్రస్థాయిలో సమస్య తీవ్రతతో పోలిస్తే సముద్రంలో కాకి రెట్ట లాంటివేనని పర్యావరణవేత్తలు విమర్శిస్తున్నారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను పెంచడం, మెట్రో రెండో విడత విస్తరణ పనులు చేపట్టడం అభినందనీయమే అయినప్పటికీ, ప్రధాన సమస్యలైన పాత డీజిల్ వాహనాలపై పూర్తి నిషేధం విధించడంలో ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది.అలాగే, నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై కఠినమైన జరిమానాలు లేదా సీలింగ్ చర్యలు తీసుకోవడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా, నగరంలో వాయు నాణ్యతను ఖచ్చితంగా కొలిచే రియల్-టైమ్ మానిటరింగ్ స్టేషన్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. దీనివల్ల ఏ ప్రాంతంలో ఎంత కాలుష్యం ఉందో తెలియజేసే సరైన డేటా ప్రజలకు మరియు పరిశోధకులకు సకాలంలో అందడం లేదు.

**పరిష్కారం దిశగా --- నిపుణులు సూచిస్తున్న చతుర్ముఖ వ్యూహం:** ఈ పర్యావరణ సంక్షోభం నుండి హైదరాబాద్‌ను కాపాడుకోవడానికి, మన తరువాతి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి పర్యావరణ మరియు శాస్త్ర నిపుణులు నాలుగు ముఖ్యమైన స్థాయిలలో తక్షణ కార్యాచరణను సూచిస్తున్నారు.పరిష్కార వ్యూహం 1. హరిత విప్లవం (2030 కల్లా 50 లక్షల చెట్లు, ప్రతి ఇంటా మిద్దె తోటలు)2. ప్రజా రవాణా వినియోగం (వ్యక్తిగత వాహనాలు తగ్గించి మెట్రో, బస్సుల వాడకం) 3. పరిశ్రమలపై కఠిన చట్టాలు (జీరో-ఎమిషన్ టెక్నాలజీ, నిరంతర నిఘా) 4. పౌర సమాజ భాగస్వామ్యం (ప్లాస్టిక్ నిషేధం, తడి-పొడి చెత్త వేరుచేయడం)మొదటి స్థాయి భారీ హరిత విప్లవం రాబోయే 2030 నాటికి హైదరాబాద్ మహానగర పరిధిలో కనీసం 50 లక్షల స్థానిక జాతుల చెట్లను నాటాలి. కేవలం నాటడమే కాదు, వాటి సంరక్షణ బాధ్యతను జీహెచ్‌ఎంసీ తీసుకోవాలి. ప్రతి అపార్ట్‌మెంట్‌లో వర్టికల్ గార్డెన్స్, మిద్దె తోటలను ప్రోత్సహించాలి.రెండవ స్థాయి ప్రజా రవాణా వైపు అడుగులు నగరవాసులు తమ విలాసవంతమైన కార్లు, బైకులను పక్కన పెట్టి మెట్రో రైళ్లు, ఎలక్ట్రిక్ బస్సులను వాడేలా ప్రోత్సాహకాలు అందించాలి. వారంలో కనీసం ఒకరోజు "నో వెహికల్ డే" గా పాటించేలా ఐటీ కారిడార్లలో నిబంధనలు తీసుకురావాలి.మూడవ స్థాయి కఠినమైన పారిశ్రామిక నిఘా నగర పరిధిలోని అన్ని ఫ్యాక్టరీలు తప్పనిసరిగా 'జీరో-ఎమిషన్' సాంకేతికతను అవలంబించేలా చట్టాలను కఠినతరం చేయాలి. కాలుష్య నియంత్రణ పరికరాలు పని చేయని పరిశ్రమల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలి. నిర్మాణ సంస్థలు గ్రీన్ నెట్స్ వాడటం, నీటిని చల్లడం తప్పనిసరి చేయాలి.నాల్గవ స్థాయి పౌర సమాజ బాధ్యత ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడు పర్యావరణ స్వచ్ఛంద సేవకుడిగా మారాలి. పరిసరాలలో ప్లాస్టిక్, ఎండుటాకులు తగులబెట్టడం ఆపాలి. ఇంటి వద్దే తడి-పొడి చెత్తను వేరుచేసి వ్యర్థాల సమర్థ నిర్వహణకు సహకరించాలి.హైదరాబాద్ నగరం కేవలం కాంక్రీట్ కట్టడాల సమాహారం కాదు,అది కోట్లాది మంది కలల నిలయం, జీవన స్రవంతి. ఈ నగరం పర్యావరణ అగ్నిపరీక్షను ఎదుర్కొంటున్న తరుణంలో, పాలకులు మరియు పౌరులు కళ్లు తెరవకపోతే, రాబోయే రోజుల్లో మనం సంపాదించే సంపాదనంతా ఆక్సిజన్ సిలిండర్లకు, ఆసుపత్రి బిల్లులకే సరిపోతుంది. స్వచ్ఛమైన శ్వాస మన హక్కు దాన్ని కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత.

# కూకట్‌పల్లి సర్కిల్ డీసీ ఆంజనేయులకు ఘన సత్కారం

## హెచ్‌ఏఎల్ యూనియన్ నాయకుల శుభాకాంక్షలు

## సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని డీసీ హామీ

**బాలానగర్, మే 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును హెచ్‌ఏఎల్ యూనియన్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కూకట్‌పల్లి సర్కిల్ డీసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు. అలాగే గౌతమ బుద్ధుడి చిత్రపటాన్ని బహూకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీ ఆంజనేయులు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వైస్



ప్రెసిడెంట్ కుతాడి కృష్ణ, జాయింట్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్, ఐసీడీ కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, పాషా తదితరులు పాల్గొన్నారు. నూతన డీసీకి అభినందనలు వెల్లువెత్తుతున్న వేళ... ప్రజా సమస్యల పరిష్కారంపై ఇచ్చిన హామీపై స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కులగణన వ్యతిరేకులకు సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు

## కేంద్ర ప్రభుత్వం ఓబీసీల లెక్కింపు చేపట్టాలి..బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్


**మంచిర్యాల మే 23 (క్రైమ్ మిర్రర్) :** దేశంలో జనగణనతో పాటే బీసీ కులగణనను చేపట్టవచ్చంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ తీర్పు కులగణనను వ్యతిరేకిస్తున్న శక్తులకు చెంపపెట్టు లాంటిదని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కోర్టు తీర్పు నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి దేశవ్యాప్తంగా ఓబీసీ కుటుంబాల లెక్కింపునకు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కాలనే లక్ష్యంతో బీసీ సమాజాలు దశాబ్దాలుగా చేస్తున్న పోరాటానికి ఈ తీర్పు ద్వారా న్యాయం చేకూరిందని పేర్కొన్నారు.దేశంలో నెలకొన్న సామాజిక,రాజకీయ, ఆర్థిక అసమానతలను రూపుమాపడానికి కులగణన అత్యంత కీలకమైన సాధనమని నరెడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు.ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో సరైన సంక్షేమ పథకాలను రూపొందించాలన్నా, వెనుకబడిన వర్గాలకు జనాభా దామాషా ప్రకారం న్యాయమైన వాటా దక్కాలన్నా ఖచ్చితమైన గణాంకాలు అవసరమని సుప్రీంకోర్టు సైతం



సమర్థించడం శుభపరిణామన్నారు.గతంలో కులగణన చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఆ తర్వాత వెనకడుగు వేసి బీసీలను వంచించాలని చూసిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రం తన పంథాను మార్చుకుని, ప్రస్తుతం దేశంలో సాగుతున్న కుటుంబాల లెక్కింపు ప్రక్రియలోనే బీసీల వివరాలను కూడా నమోదు చేయాలని కోరారు. బీసీల ఆకాంక్షను గుర్తించిన సుప్రీంకోర్టుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మణ్, జిల్లా నాయకులు మెంత్యాల సంతోష్, కుడుకా మోహన్, తాటిపాముల సమ్మయ్య, బోట్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


# సమాజ రక్షణలో నిరంతరం శ్రమించే పోలీస్ ల ఆరోగ్యంపై సైబరాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి

**పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి...డీసీపీ రితీరాజ్**

**బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉచిత వైద్య శిబిరం**






**బాలానగర్, మే 23 (క్రైమ్ మిర్రర్) :** సమాజ రక్షణలో నిరంతరం శ్రమించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై సైబరాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న సిబ్బంది కోసం బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్ (ఐపీస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ హెల్త్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించింది. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ, మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్న పోలీసుల సంక్షేమం కోసం సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు కూకట్ పల్లి డీసీపీ రీతిరాజ్ తెలిపారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో జరిగిన ఈ శిబిరంలో కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని బాలానగర్, కూకట్ పల్లి, అల్లాపూర్ ప్రాంతాలకు చెందిన లా అండ్ ఆర్డర్, అలాగే ట్రాఫిక్ విభాగానికి చెందిన సుమారు 157 మంది పోలీస్ సిబ్బంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ప్రముఖ 'సింధు హాస్పిటల్' సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సిబ్బందికి కీలకమైన పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా పోలీసులలో ఒత్తిడి, జీవనశైలి లోపాలను గుర్తించేందుకు వీలుగా... విటమిన్-డి, విటమిన్-బి12, హెచ్‌బిఎ 1సీ, హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం వైద్యులు సిబ్బందికి ఆరోగ్య సూత్రాలను, తగిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి, బాలానగర్, అల్లాపూర్ పరిధిలోని సీఐలు, డీఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డీసీపీ రితీరాజ్, ఐపీఎస్, మాట్లాడుతూ" పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అందుకే వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక హాస్పిటల్స్, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో తరచూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. సరైన సమయానికి భోజనం చేయడం, యోగా, ధ్యానం వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలి. సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించిన సింధు హాస్పిటల్ బృందానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు."

# కెటిఆర్, ఎమ్మెల్యే మాయమాటలకు మోసపోకండి..ఆత్మ విమర్శ చేసుకోండి

**బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి పిలుపు**



**బాలానగర్, మే 23 (క్రైమ్ మిర్రర్) :** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను మరోసారి మాయమాటలు చెప్పి మోసం చెయ్యడానికి కేటీఆర్, కూకట్ పల్లి ఎమ్మెల్యే రంగం సిద్ధం చేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. 25 వ తేదీన కూకట్ పల్లి ఎన్.కె.ఎన్.ఆర్. గార్డెన్ లో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం అందుకు నిదర్శనమని అన్నారు. గతంలో అనేక సందర్భాల్లో ముఖ్యంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఎన్నిక ముందు అనేక బహిరంగ సభల్లో తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇస్తామని కెటిఆర్ చెప్పిన మాటలు వాస్తవం కాదా అని గుర్తుచేశారు. కెటిఆర్ మాటలకు ఆహా..ఓహో..అంటూ వత్తాసు పలికిన ఎమ్మెల్యే కూడా అవే మాయమాటలు చెప్పి తెలంగాణ ఉద్యమంలో విరచిత పోరాటం చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకర్తలకు తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు. పప్పులో కరివేపాకును వేసినట్లు ఎన్నికలు సమీపిస్తున్నాయంటే కార్యకర్తలను వాడుకుని వదిలెయ్యడమే కెటిఆర్, ఎమ్మెల్యే నైజం అని తీవ్రంగా విమర్శించారు. కార్యకర్తలను రెచ్చగొట్టడం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దిట్ట అని పేర్కొన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మాధవరం కృష్ణారావు ఆయన, ఆయన కుమారుడు దినదినం అభివృధి చెందుతూ కోట్లకు పడగలెత్తారని, ఎమ్మెల్యేను నమ్ముకున్న కార్యకర్తలకు నామినేటెడ్ పదవులుగానీ, అభివృధి చెందిన దాఖలాలు గానీ ఎక్కడా లేవని తీవ్రంగా విమర్శించారు. త్వరలో జరగబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మరోసారి కార్యకర్తలను మోసం చేసి మాయమాటలు చెప్పేందుకు సోమవారం వస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కెటిఆర్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# కాలనీ నాయకులు అప్రమత్తం కాకపోతే ముప్పే!

**రంగంలోకి దిగి క్లియర్ చేసిన మున్సిపల్, విద్యుత్ సిబ్బంది**

**నిజాంపేట్, మే 23 (క్రైమ్ మిర్రర్):** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ జగన్ స్టూడియో పరిసర ప్రాంతంలో గురువారం ఒక చెట్టు కొమ్మ ఒక్కసారిగా రోడ్డుపై విరిగిపడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఒక పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. అయితే మరికొన్ని భారీ కొమ్మలు విరిగిపడటానికి సిద్ధంగా ఉండటాన్ని గమనించిన స్థానిక కాలనీ నాయకులు బోట్ల తిరుపతి, శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్ లు వెంటనే అప్రమత్తమయ్యారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయాందోళనల మధ్య, వారు ఈ సమస్యను కుత్బుల్లాపూర్ జోన్ మున్సిపల్ అధికారుల దృష్టికి, ప్రగతి నగర్ విద్యుత్ ఏఈ దృష్టికి తక్షణమే తీసుకెళ్లారు.

?కాలనీ ప్రతినిధుల ఫిర్యాదుకు అధికారులు అత్యంత వేగంగా స్పందించారు. మున్సిపల్, విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయంతో శనివారం ఉదయం నుంచే యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టారు. జగన్ స్టూడియో పరిసరాలతో పాటు ఎన్ఆర్ఐ కాలనీలోని ఝాన్సీ లక్ష్మీబాయి పార్కులో ప్రమాదకరంగా మారిన భారీ వృక్షాల కొమ్మలను, హైటెన్షన్, కరెంట్ వైర్లకు అడ్డుగా ఉన్న భాగాలను కత్తిరించి పూర్తిగా తొలగించారు. ప్రజల ప్రాణాల భద్రతకు పెద్దపీట వేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేగంగా స్పందించినందుకు అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి ఎన్ఆర్ఐ కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

**బంగారం, వెండి వస్తువుల స్వాధీనం**



**భద్రాద్రి కొత్తగూడెం మే 23:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల ఎస్సీ కాలనీలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేధించి ఒక నిందితుడిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 10వ తేదీన ఎస్సీ కాలనీకి చెందిన నల్లగట్ల ప్రశాంత్ తన బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో అతని ఇంట్లో చోరీ జరిగినట్లు ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ఎస్సీ కాలనీకి చెందిన రాగం అశోక్, ఇసంపల్లి జంపయ్యలు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో నిందితుడు రాగం అశోక్‌ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 35 గ్రాముల బంగారు వస్తువులు, 206 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ఇసంపల్లి జంపయ్య ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు ఊరికి వెళ్లే ముందు విలువైన వస్తువులను ఇళ్లలో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని, అలాగే ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

# తల్లాడ కాంగ్రెస్ లో ముదిరిన వర్గ పోరు

## పాత కాంగ్రెస్ నేతల పయనం ఎటు?

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా అనేక కష్టనష్టాలకు ఓర్చి కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకొచ్చిన నాయకులకు సత్తుపల్లి నియోజకవర్గ బాధ్యులు పదవుల విషయంలో ప్రాధాన్యం ఇవ్వకుండా మొండి చేయి చూపటంతో టిఆర్ఎస్ పార్టీ నుంచి తనతో పాటు కాంగ్రెస్లో జాయిన్ అయిన నాయకులకు మాత్రమే ప్రాధాన్యం కల్పించడంతో గత ప్రభుత్వంలో అనేక కేసులు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో ఆదుకున్న నాయకులకు ప్రాధాన్యం లేకుండా చేస్తుండడంతో డాక్టర్ మట్టా దయానంద్ ఒంటెద్దు పోకడలతో కాంగ్రెస్ పార్టీకే కాక కార్యకర్తలకు తీవ్ర అన్యాయం చేస్తుండటంతో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఇటీవల హైదరాబాదులో కాంగ్రెస్ అధిష్టానానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కిఫిర్యాదు చేయడంతో అధిష్టానం కాంగ్రెస్ పార్టీ పదవులు నూతన సొసైటీ అధ్యక్షుల నియామకాలను నిలుపుదల చేయడంతో విధి లేక మొక్కుబడిగా సత్తుపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తల్లాడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పేరిట సభ నిర్వహించి అందులో తనకు అనుకూలమైన కార్యకర్తలతో సీనియర్ కాంగ్రెస్ నాయకులను అసభ్యకరంగా పలు దూషణలు చేయించడంతో సమావేశంలో వాతావరణం వేడెక్కిఅక్కడి సభ అర్ధాంతరంగా తోపులాట జరిగి ఎక్కువమంది కాంగ్రెస్



పార్టీ కార్యకర్తలు మనస్థాపం చెంది అక్కడి సభ నుంచి వెళ్లిపోవడం జరిగింది. అయినను మట్టా దయానంద్ ప్రవర్తనలో మార్పు రాకపోగా పక్షపాత ధోరణితో వర్గ రాజకీయాలకు తావిచ్చి కక్ష సాధింపు ధోరణితో ప్రవర్తిస్తుండటంతో విసిగి వేసారిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు నిన్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా అప్పయ్య ఇంటి వద్ద పాత తరం కాంగ్రెస్ నాయకులు అందరూ మండల పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన సమావేశమై భవిష్యత్ కార్యాచరణ నిర్ణయాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మలీదు కోటేశ్వరరావు తూము వీరభద్రరావు సొసైటీ చైర్మన్ నారా పోగు వెంకట్ గంగాదేవిపాడు మాజీ సర్పంచ్ ఎర్రమల రామ్మోహన్ రెడ్డి సర్పంచ్ ముద్దునూరు కిరణ్ కుమార్ కటికి సర్పంచ్ మల్లారం దమ్మలపాటి ప్రకాష్ రావు మువ్వ రోశయ్య అడపా అనిల్ యూత్ కాంగ్రెస్ నాయకులు గుజ్జర్లపూడి చింటూ వైస్ ప్రెసిడెంట్ మంగాపురం చిత్తలూరి రమేష్ ఐఎన్టియుసి ప్రెసిడెంట్ గోగుల రాఘవ బిసి సెల్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ధర్మ సోత్ దశరద్ నాయక్ లు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఆదుకొన్న పాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని వర్గ విభేదాల వల్ల ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక పంచాయతీలను కోల్పోవడం జరిగిందని దీనికి కారణం నాయకుల ఒంటెద్దు పోకడలు కారణమని కనీసం రాబోయే ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికలలో అందరూ సమన్వయంతో కృషిచేసి ముందుకు పోవాలని ముక్త కంఠంతో కోరినారు. లేకపోతే తమ దారి తాము చూసుకుంటామని గ్రామస్థాయి నాయకులకు కనీస గుర్తింపు లేకపోవడం అభివృద్ధి పనులకు సైతం ఆహ్వానించకుండా శుభకార్యాల విషయంలో కూడా రాజకీయాలు చూపిస్తూ అసలైన కార్యకర్తలను విస్మరిస్తూ ఇప్పటికైనా గ్రూప్ రాజకీయాలు లేకుండా అందర్నీ కలుపుకొని పోవాలని కోరినారు. ఇప్పటికైనా మేల్కొని ఏకపక్ష ధోరణి విడనాడి సమర్థులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలను గుర్తించి పార్టీ పదవుల్లో వివిధ నామినేటెడ్ పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వవలసినదిగా కోరుతూ ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూదాన్ భూముల సమస్యపై ఎంపీ ఈటెల రాజేందర్ కి స్థానికుల వినతి

కూకట్ పల్లి, మే 23 (క్రైమ్ మిర్రర్) : కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఆచార్య వినోబాభావే పురం (ఏవీబీపురం)తో పాటు భూదాన్ బోర్డుకు సంబంధించిన స్థలాలను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక ప్రజలతో కలిసి ఎంపీ కి భూదాన్ భూముల సమస్యలను వివరించారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ భూదాన్ బోర్డుకు సంబంధించిన భూములను పేద, మధ్యతరగతి ప్రజలకు అమ్మి డబ్బులు వసూలు చేశారని, ఇప్పుడు ఆ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే సమయంలో అవి ఐడిపిఎల్‌కు చెందిన భూములని చెబుతూ ఐడిపిఎల్ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ సిబ్బంది అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించి మోసపోయామని తమ గోడును ఎంపీ కి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కూకట్‌పల్లిలో సుమారు 26.6 ఎకరాల భూదాన్ భూమి ఉందని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని చెప్పి తప్పుడు హామీలు ఇచ్చారని ఆరోపించారు. ఈ సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి డబ్బులు తీసుకుని ప్రజలను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా స్థానిక దళితులు, పేద, మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉన్నా ప్రభుత్వాలు జోక్యం చేసుకుని పేదలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక దళితులు, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ప్రభుత్వ భూములు, చెరువుల రక్షణే ధ్యేయం

### హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ వినతి

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములను అక్రమ ఆక్రమణల నుంచి కాపాడాలని, అలాగే నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను సుందరీకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ కోరారు. బుద్ధ భవన్‌లోని హైడ్రా కార్యాలయంలో కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధి, రక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా సరిహద్దులను రక్షించాలన్నారు. మార్కండేయనగర్‌లోని నర్సబాయ్‌కుంటను, గగన్‌పహాడ్ అప్ప చెరువు, రాజేంద్రనగర్‌లోని పతద్తికుంట చెరువులను పర్యాటక ప్రాంతంగా సుందరీకరించాలన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమణలు చేయకుండా కాపాడి, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడేలా చూడాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే వినతిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భస్త్రముల రక్షణకు, చెరువులు, కుంటలను సుందరీకరణకు తమవంతు పూర్తి సహకారం అందిస్తానని, ఆక్రమణలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత ముందుకు సాగాలి. జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం మే 23 :** పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీ నుండి ఈ రోజు వరకు యువజనోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వివిధ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ నెల 4 న ఖమ్మంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన 105 మంది యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ ప్రొవిజినల్ ఆఫర్ లెటర్లను అందజేశారు. యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. యువత అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి బలమైన పునాదన్నారు. అనంతరం సీఎం కప్ -- 2026తో పాటు ఇతర క్రీడా పోటీలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, సమ్మర్ క్యాంపుల్లో విశేష ప్రతిభ ప్రదర్శించిన యువతకు జిల్లా కలెక్టర్ మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా యువత ప్రతిభ




చాటుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ టూరిజం రూపొందించిన “తెలంగాణ టూరిజం బ్రాండ్ కిట్ -- తెలంగాణ జరూర్ ఆనా”ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక, పర్యాటక విశేషాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ బ్రాండ్ కిట్ ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా యువతకు టూరిజం శాఖ అందిస్తున్న “సర్టిఫికేట్ కోర్స్ ఆన్ మ్యూజియాలజీ” మరియు “సర్టిఫికేట్ కోర్స్ ఆన్ ఆర్కియాలజీ” కోర్సుల గురించి కలెక్టర్ వివరించారు. టూరిజం రంగంపై ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు. కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కో-ఆర్డినేటర్ డా. పి. నాగరాజు (డీడీ, మ్యూజియమ్స్)ను ఫోన్ నెంబర్లు 9849905722, 9849905723 ద్వారా లేదా archaeologydht@gmail.com ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం సందర్శించారు పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ పోలీసుల పనితీరు విచారణ నివేదికలు జనరల్ డైరీ రికార్డులను సీజ్ చేసిన వాహనాలు పరిసరాలను పరిశీలించారు. రానున్న ఎన్నికలకు క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం పెండింగ్ కేసులు పరిశీలించారు విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.



# విజయవంతంగా ముగిసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

### ఆరు సాగు సంబంధిత అంశాల పై సుమారు రెండున్నర లక్షల మంది రైతులకు అవగాహన

**గండిపేట(క్రైం మిర్రర్):** వ్యవసాయ శాఖ సహకారం తో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏప్రియల్ 27 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నేటి తో విజయవంతంగా ముగిసింది. 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగం గా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా రఘునాథపాలెం రైతు వేదిక ద్వారా ఏప్రిల్ 27వ తేదీన లాంఛనం గా ప్రారంభించారు. నాలుగు వారాలు గా 32 జిల్లాలలోని 1600 గ్రామాల్లో సుమారు 400 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, 1000 మంది విద్యార్థులు, సుమారు 600 మంది వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొని సుమారు 2.50 లక్షల మంది రైతులని ప్రత్యక్షం గా కలిశారని వర్సిటీ ఉపకులపతి ప్రొ. అల్దాస్ జానయ్య తెలిపారు. తక్కువ యూరియా వాడి, సాగు ఖర్చు తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, అవసరం మేరకే రసాయనాలని వాడాలని, పంట మార్పిడి విధానాలని అనుసరించాలని, మార్కెట్



లో గిరాకీ ఉన్న వరి రకాల నే సాగు చేయాలని, సాగు నీటిని ఆదా చేయాలని, సేంద్రియ సాగు పద్ధతు లని పాటించి ఆరోగ్య కరమైన ఆహారాన్ని పండించి మానవ ఆరోగ్యాన్ని కాపాడాలనే అంశాలపై ఈ కార్యక్రమం లో రైతులకు అవగాహన కలిపించారు. ఏప్రియల్ 27 వ తేదీ నుంచి నేటి వరకూ జరిగిన ఈ కార్యక్రమం లో వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా లోని పదర గ్రామం రైతు వేదిక లో ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల ముగింపు కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిధులు గా పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. వీరితో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ గారు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి లతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



# ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులందరికీ వేతనాలు పెంచాలి

## పర్మినెంట్ చేయాలి, కనీస వేతనం 26 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి

### జిహెచ్ఎంసి ఎంప్లాయిస్యూనియన్‌బిరంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్

**గండిపేట(క్రైం మిర్రర్):** జిహెచ్ఎంసి కార్మికుల సమస్యలు పరిష్కరిపరిష్కరించా బండ్లగూడ జాగిర్ సిఐటియు నాయకులు సురేష్ అధ్యక్ష న జనరల్ బాడీ సమావేశం కార్మికులతో నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ హాజరై మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి మున్సిపాలిటీలన్నిటిని జిహెచ్ఎంసిలుగా మార్చారు కానీ ఇప్పటివరకు మున్సిపాలిటీ కార్మికుల వేతనాలు చెల్లిస్తున్నారు, ఉదాహరణకు బండ్లగూడ జాగిర్ లో ఉన్నటువంటి కార్మికులకు అనేక రోజుల నుండి నిరసనలు పోరాటాలు చేస్తున్న సందర్భంగా ఈనెల నుండి జిహెచ్ఎంసి వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు. అదే మాదిరిగా నార్సింగి , మణికొండ జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు చెందిన జిహెచ్ఎంసి కార్మికులకు వెంటనే జిహెచ్ఎంసి వేతనాలు చెల్లించాలన్నారు. జిల్లా పరిధిలో మున్సిపాలిటీల నుండి జిహెచ్ఎంసిలుగా విలీనం మైనటువంటి కార్మికులందరికీ వెంటనే జిహెచ్ఎంసి వేతనాలు చెల్లించాలన్నారు. ఒకే రకమైన వేతన ఉండాలని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికులందరినీ సూపర్వైజర్లను పర్మినెంట్ చేయాలని, లేనియెడల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. సూపర్వైజర్లకు 30000 వేతనం, 3000 పెట్రోల్ అలవెన్స్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన మున్సిపల్ కార్మికులకు 25



లక్షలు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, 60 సంవత్సరాలు వయసు పైబడిన కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు వారసులు లేని వారికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని, మరణించిన కార్మికుని దాన సంస్కారాలకు 30,000 మట్టి ఖర్చులు ఇవ్వాలని, ఆదివారాలు, పండగలు సెలవులు వారంతపు సెలవులు, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, మూడు కార్పొరేషన్ పరిధిలో ఎస్ఎఫ్ఏ లకు, జవాన్లకు వర్క్ ఇన్స్పెక్టర్ లకు ప్రమోషన్లు కల్పించాలి, సూపర్వైజర్ లేని గ్రూపులకు వెంటనే సూపర్వైజర్ నియమించాలి, సూపర్వైజర్లు చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి సూపర్వైజర్ ఉద్యోగం ఇవ్వాలి, మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి, బయోమెటిక్ అటెండెన్స్ విధానంలో మార్పులు చేయాలి పని ప్రదేశాల వద్దనే టైం హాజరు తీసుకోవాలి ఈ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు సూపర్వైజర్లందరూ ఐక్యంగా పోరాటం చేయాలని లో కార్మికులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడి అరెస్ట్



**గండిపేట(క్రైం మిర్రర్):** రోడ్డుపై నడుకుంటూ వెళ్తున్న ఓ మహిళను లైంగిక వేధింపులకు గురి చేసిన నిందితుడిని నార్సింగి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నార్సింగి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 14వ తేదీన మధ్యాహ్నం అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని సమీప ప్లే స్కూల్ నుంచి తన 2.5 ఏళ్ల చిన్నారని తీసుకుని బాధితురాలు తిరిగి వస్తుండగా ప్రధాన రహదారి నుంచి ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆమెను వెంబడించాడన్నారు. వెనుక వైపు నుంచి ఆమె దుస్తులను పైకి లాగుతూ ఆ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడన్నారు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా నిందితుడు మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండల చకలిపల్లి గ్రామానికి చెందిన నాగరాజు(26) ప్రస్తుతం పుప్పాలగూడలో నివాసం ఉంటున్నాట్లు గుర్తించామన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఎటువంటి నేర చరిత్ర లేదని ఇంతకు ముందు ఇలాంటి నేరాల్లో ఎప్పుడూ పాల్గొనలేదని వెల్లడైందని తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## సరస్వతి అంత్య పుష్కారాలకు భద్రాచలం నుండి బస్సు సౌకర్యం.



**భద్రాద్రి కొత్తగూడెం మే 23:** భూపాలపల్లి జిల్లాలో జరిగే సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులకు భద్రాచలం డిపో నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ పి జంగయ్య శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న అనగా బుధవారం రాత్రి 10 గంటలకు భద్రాచలం బస్సు స్టాండ్ నుండి బయలు దేరి గురువారం ఉదయం పుష్కర స్నానం అనంతరం బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు భద్రాచలం చేరునని ఆయన తెలిపారు. ఈ బస్సు కు టికెట్ ధర పెద్దలకు 1000/- రూపాయలు, పిల్లలకు 600/- రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. కావున సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు, ఇతర వివరాలకు 9553990399, 9390612253 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఓల్డ్ కర్నూల్ రోడ్‌పై అస్తవ్యస్తంగా డ్రైనేజీల లీకేజీలు

### 16 సంవత్సరాలు అవుతున్నా సమస్య పరిష్కారం కాలేదు

### మైలార్ దేవ్ పల్లి బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** గగన్‌పహాడ్ వైపు వెళ్లే ఓల్డ్ కర్నూల్ రోడ్ అండర్‌పాస్ వద్ద గత 16 సంవత్సరాలుగా తీవ్రమైన ?డ్రైనేజీ లీకేజీ సమస్య కొనసాగుతుంది. మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమైయ్యారు. 2009లో ఈ అండర్‌పాస్ ప్రారంభమైనప్పటి నుంచి ఈ సమస్య అలాగే ఉండిపోయినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు పూరిగా విఫలమయ్యారు. ప్రతి రోజు డ్రైనేజీ, మురుగు నీరు జలపాతం లాగా ప్రధాన రహదారిపై పడుతూ ఉండటంతో తీవ్ర దుర్వాసన, దోమల పెరుగుదల, ప్రజల ఆరోగ్య సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వేలాది మంది ప్రజలు ప్రతిరోజూ ఈ ప్రధాన రహదారిని ఉపయోగిస్తున్నప్పటికీ ప్రభుత్వం, సంబంధిత శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. 2009 నుంచి ఇదే స్థానిక ఎమ్మెల్యే ప్రతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఈ సమస్యను పరిష్కరించలేదు. ప్రతి రోజు ఈ అండర్‌పాస్ మీదుగా ప్రయాణించే ప్రజల ఇబ్బందులు స్థానిక ఎమ్మెల్యేకు కనిపించకపోవడం బాధాకరమని స్థానికులు వెల్లడిస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి నీటి నిల్వలు, జారిపడే ప్రమాదాలు, వాహనాదారులకు ఇబ్బందులు, స్కూల్ పిల్లలు, స్థానిక ప్రజలకు తీవ్ర కష్టాలు ఎదురవుతున్నాయి. ఇంత ముఖ్యమైన రహదారిపై ఉన్న సమస్యను సంవత్సరాలుగా పరిష్కరించకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రనగర్ ప్రజలు పనికిరాని ప్రభుత్వం, నిర్లక్ష్య నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, జలమండలి, సంబంధిత శాఖలు వెంటనే స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

### దైద రవీందర్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు ఒ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిజన్మదిన సందర్భంగా వారి జన్మదిన వేడుకలు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని ఏరియా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట పుల్లయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, చింతల శ్రీనివాస్ యాదవ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సొసైటీ చైర్మన్ శపథం రెడ్డి

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పిట్లం మండలం రాంపూర్ (కలన్),చిల్లర్గి,గౌరారం తాండ గ్రామాలలో శనివారం జోన్న కొనుగోలు కేంద్రాలను చిల్లర్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ శపథం రెడ్డి పూజ కార్యక్రమాల అనంతరం కొబ్బరికాయ కొట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ శపథం రెడ్డి మాట్లాడుతూ....రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని,దళారులకు అమ్మి మోసపోవద్దనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రాధా మురళీధర్ గౌడ్,గుంట అనిత-హన్మాన్లు,నునావత్ లక్ష్మి,ఉప సర్పంచ్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్,సొసైటీ సీఈఓ సంతోష్ రెడ్డి,పిట్లం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాకలి మైసయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ నూతన ఎస్ఐ రాంబాబుకు సన్మానం

### శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తాం




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాంబాబును, శనివారం మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కుమారస్వామి ఆధ్వర్యంలో, నాయకులు ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కుమారస్వామి మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడకూడదని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ న్యాయం చేయాలని ఎస్ఐని కోరారు. ప్రస్తుత రోజుల్లో యువతను పట్టి పీడిస్తున్న మారక ద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. యువతకు వీటివల్ల జరిగే నష్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎస్ఐ రాంబాబు సానుకూలంగా స్పందిస్తూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గ్యార గోపాల్, బీజేపీ నాయకులు పంగ యాదయ్య, అమాంచాల దామోదర్, పంగ లక్ష్మణ్, దండేటికార్ మహేష్, వద్దేపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి నల్గొండ ప్రధాన కార్యదర్శిగా చెల్లం

### పాండురంగారావు రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నిసార్ కళా ప్రాంగణంలో, ఘనంగా నిర్వహించిన తెలంగాణ ప్రజా నాట్యమండలి నల్గొండ జిల్లా 4వ మహాసభల్లో, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెల్లం పాండురంగారావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో జన్మించి, గ్రామం, మండల స్థాయిల నుండి తన అద్భుతమైన పాటల ద్వారా, జిల్లా స్థాయి వరకు ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా కమిటీకి, రాష్ట్ర ప్రజా నాట్యమండలికి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాటే తన ప్రాణమని, ప్రజల కోసం, ప్రజా చైతన్యం కోసం, సమాజ మార్పు కోసమే తన గళం నిరంతరం సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. నేటి వికృత సంస్కృతికి వ్యతిరేకంగా, సమాజ హితం కోసం మంచి వైపు నిలబడి, పాటను ఒక తూటాగా మలుచుకుని, ప్రజా చైతన్యమే ధ్యేయంగా తన జీవిత ప్రయాణం కొనసాగుతుందని పాండురంగారావు అన్నారు.



# ఖమ్మంలో జుబేదా అలీ సందడి.. అభిమానులతో కళకళలాడిన ఎగ్జిబిషన్

### "సిటీ థింగ్స్... ఇండియన్ కల్చర్..."కు విశేష ఆదరణ

### ఖమ్మంలో ఈనెల 23, 24 వ తేదీలలో అందుబాటులో జూబేదా ఆలీ ఎగ్జిబిషన్ కలెక్షన్స్..

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సోషల్ మీడియా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందిన జుబేదా అలీ ఖమ్మం నగరంలో నిర్వహించిన "సిటీ థింగ్స్... ఇండియన్ కల్చర్..." ఎగ్జిబిషన్ కం సేల్‌కు అపూర్వ స్పందన లభించింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఆభరణాలు, ట్రెండీ దుస్తులు, స్టైలిష్ హ్యాండ్ బ్యాగ్‌లు, ప్రత్యేక కలెక్షన్స్‌ను చూసేందుకు మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ అభిమానులు ఉత్సాహంగా ఎగ్జిబిషన్‌కు చేరుకుని జుబేదా అలీతో ఫోటోలు దిగుతూ ఆప్యాయంగా పలకరించారు. సోషల్ మీడియాలో ఆమెను ఫాలో అవుతున్న యువత "నెక్స్ట్ లెవెల్ ఫాలోయింగ్"ను ప్రత్యక్షంగా చూపిస్తూ ప్రాంగణాన్ని సందడిగా మార్చారు. అభిమానులతో ఆమె మమేకమైన తీరు అందరినీ ఆకట్టుకుంది.మెట్రో పాలిటన్ నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే ఫ్యాషన్ కలెక్షన్స్‌ను





ఖమ్మం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం విశేషమని సందర్శకులు పేర్కొన్నారు. నాణ్యమైన ఆభరణాలు, సంప్రదాయ డిజైన్లు, ఆధునిక ఫ్యాషన్ సమన్వయంతో రూపొందించిన కలెక్షన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తక్కువ ధరలో మంచి నాణ్యతతో వస్తువులు అందుబాటులో ఉండటంతో కొనుగోలుదారులు ఆసక్తి కనబరిచారు.ఆభరణాలు కేవలం అలంకరణ కాదు... అవి వ్యక్తిత్వానికి ప్రతిబింబం, అనే భావనతో జుబేదా అలీ తన కలెక్షన్స్‌ను రూపొందించినట్లు అభిమానులు అభిప్రాయపడ్డారు. సంప్రదాయం, స్టైల్, ఆత్మవిశ్వాసాన్ని కలగలిపిన ఈ ఎగ్జిబిషన్ ఖమ్మం ఫ్యాషన్ ప్రేమికులకు ప్రత్యేక అనుభూతిని అందించింది.

# బాధితురాలికి న్యాయం చేయాలి : మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రేమ పేరుతో యువతిని వేధించడమే కాకుండా, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను చూపిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్న యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని తన నివాసంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలికి ప్రభుత్వం అండగా నిలవాలని, ఆమెకు తగిన న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన ఓ యువకుడు, మండలంలోని గ్రామానికి చెందిన యువతిని ప్రేమ పేరుతో నమ్మించి చనువుగా మెలిగాడు. ఒకే పాఠశాలలో చదువుకున్నప్పటి పరిచయం ప్రేమగా మారిన క్రమంలో ఆ సమయంలో తీసిన ఫోటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని యువకుడు ఆమెను బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు. మతాలు వేరు కావడంతో పాటు, యువతి పైచదువుల కోసం వెళ్లినప్పటి నుంచి యువకుడిలో అనుమానం పెరిగి, వేధింపులు తీవ్రమయ్యాయి. యువతి చదువుతున్న కళాశాలకు వెళ్లి దాడులకు పాల్పడటం, కుటుంబ సభ్యులను, బంధువులను బెదిరించడం వంటి అరాచకాలకు పాల్పడ్డాడు.నిందితుడు యువతిపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తూ, తన మాట వినాలని, వేరే



ఎవరితోనూ మాట్లాడొద్దని, కనీసం దేవాలయాలకు కూడా వెళ్లకూడదని ఆంక్షలు విధించాడు. తన మతానికి అనుగుణంగానే ఉండాలంటూ నిత్యం వేధింపులకు గురిచేశాడు. ఈ వేధింపులు భరించలేక యువతి హైదరాబాద్‌కు వెళ్లగా, కుటుంబ సభ్యులు ఆమె కోసం మే 14 న ఊర్కొండ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆమెను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన సమయంలో, తనపై జరుగుతున్న వేధింపులను యువతి పోలీసుల ముందు ఉంచింది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద విచారణ జరుపుతున్నారు.అయితే, నిందితుడిని కేసు నుంచి బయటపడేసేందుకు కొంతమంది రాజకీయ నాయకులు తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది అత్యంత దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆయన స్వయంగా కల్వకుర్తి డీఎస్పీకి ఫోన్ చేసి బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి అండగా ఉండటమే కాకుండా, చట్టం తన పని తాను చేసుకుపోయేలా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి





### డి.ఎస్.పి శ్రీనివాస్ సీఐ కొండల్ రెడ్డి

### పరిగి పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని పరిగి డీఎస్పీ శ్రీనివాస్ సిఐ కొండల్ రెడ్డి బక్రీద్ పండుగ సందర్భంగా పరిగి పోలీస్ స్టేషన్‌లో శనివారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పరిగి డీఎస్పీ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, సీఐ కొండల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో, సామరస్య భావంతో జరుపుకోవాలని సూచించారు. ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకుంటూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పండుగలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మీర్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ పరిగి పట్టణంలో ఇప్పటివరకు అన్ని పండుగలను ప్రజలు సోదరభావంతో కలిసి జరుపుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యత, పరస్పర గౌరవంతో ప్రతి పండుగను శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు.సమావేశం అనంతరం మీర్ మహమ్మద్ అలీ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కొండల్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎస్ఐ మోహనకృష్ణ, దోమ ఎస్ఐ వసంత్ జాదవ్, కుల్కచర్ల ఎస్ఐ వి.రమేశ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, నయీమ్ మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి




### 9 మంది అరెస్ట్.. రూ.35 వేల నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హమీదుల్లానగర్ గ్రామంలో ఉన్న బటర్‌ప్లై ఫామ్ హౌస్‌పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేశారు.పోలీసుల సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా మూడు కార్డుల పేకాట బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో శంషాబాద్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని దాడి చేపట్టారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.35 వేల నగదు, 8 సెల్‌ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.పట్టుబడిన వారిపై తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపారు.

# ఇసుక టిప్పర్ పట్టివేత: కేసు నమోదు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వాహనాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు. శనివారం తిరుపతి హైవేలో రఘుపతిపేట, రామగిరి నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టీ ఎస్ 31 టీ 2997 నెంబర్ గల టిప్పర్ను పట్టుకొని టిప్పర్ డ్రైవర్, ఓనర్ సురేష్ పై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



# వడదెబ్బకు వంట మాస్టర్ మృతి

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్, మే 23 :** మిర్యాలగూడ పట్టణంలో తీవ్ర ఎండల ప్రభావం కొనసాగుతోంది. పట్టణంలోని 29వ వార్డుకు చెందిన వంట మాస్టర్ షేక్ ఇస్మాయిల్ (30) శనివారం వడదెబ్బకు గురై మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. మృతుడు రోజువారీ కూలి పనులతో కుటుంబాన్ని పోషించేవాడని తెలిసింది. ఆయనకు భార్యతో పాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఇస్మాయిల్‌నే ఆధారమని స్థానికులు తెలిపారు.ఇటీవల మిర్యాలగూడలో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరుకోవడంతో మధ్యాహ్న వేళల్లో రహదారులు, బజార్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండల తీవ్రత పేద, కార్మిక వర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇస్మాయిల్ కుటుంబం ఆర్థికంగా బలహీన స్థితిలో ఉందని, ప్రభుత్వము వెంటనే స్పందించి ఆదుకోవాలని మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్ కోరారు.



# వర్షపు ఈదురు గాలులకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు



**క్రైమ్ మిర్ర కూల్కచర్ల:** వికారాబాద్ జిల్లా మండలంలోని చల్లాపూర్ హన్మ్య నాయక తండాలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఈదురు గాలులకు ఇండ్లు దెబ్బతిని కూలిపోవడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంక చర్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు కుల్కచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్ శనివారం నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది. బాధితులకు అండగా ఉంటామని ఇల్లు కూలిపోయిన వారికి ఎమ్మెల్యేతో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈదురు కాలులకు కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫర్ పూర్తిగా ధ్వంసం రావడం జరిగిందని ఆ సమస్యను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని టాటా వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మ్య నాయక్ తాండ సర్పంచ్ సువాలీ బాయ్, చెల్లాపూర్ సర్పంచ్, పీరంపల్లి సర్పంచ్ వెంకటయ్య, ఘనపూర్ సర్పంచ్ రవీందర్, రాంపూర్ సర్పంచ్ తిరుపతయ్య, చెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంజలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమృతయ్య, నీలయ్య, లింగంపల్లి వెంకట్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.నిన్న జరిగినటువంటి భారీ ఇదురు గాలికి కుల్కచర్ల మండలంలోని చెల్లాపూర్ హన్మ నాయక్ తండ గ్రామపంచాయతీలో ఇండ్లు కూలిపోవడం జరిగింది స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి గారు ూవీజ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు గారు కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ వెళ్లి బాధితులను పరామర్శించడం జరిగింది ఇండ్లు కూలిపోయిన వారికి ఇంద్రమ్మ ఇల్లు ఇస్తామని ఎమ్మెల్యే గారితో మాట్లాడి హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా కరెంట్ సమస్యలు ఏమి ఉన్న వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హన్మ నాయక్ తండ సర్పంచ్ సువాలి బాయ్ చేల్లాపూర్ సర్పంచ్ పీరంపల్లిసర్పంచ్ వెంకటయ్య ఘనపూర్ సర్పంచ్ రవీందర్ రాంపూర్ సర్పంచ్ తిరుపతయ్య చెల్లాపూర్ గ్రామ అధ్యక్షులు అంజిలయ్య భరత్ రెడ్డి ఏం సి డైరెక్టర్ అమృతయ్య నీలయ్య లింగంపల్లి వెంకటేష్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు



## సందేశంతో ఓ అందాల రాక్షసి

స్వీయ దర్శకత్వంలో షెరాజ్ మెహదీ హీరోగా నటించిన చిత్రం 'ఓ అందాల రాక్షసి'. స్కై ఈజ్ ది లిమిట్ స్టూడియోస్ పతాకంపై సురీందర్ కౌర్ నిర్మించారు. గతంలోనే ఈ సినిమా విడుదలైంది. తాజాగా ప్రేక్షకుల అభ్యర్థన మేరకు ఈ చిత్రాన్ని ఈ నెల 24న రీరిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఇటీవల మీడియా సమావేశాన్ని నిర్వహించారు. మహిళా ప్రధాన చిత్రమిదని, చక్కటి సందేశంతో ఆకట్టుకుంటుందని, సమాజంలో అమాయక మహిళలు ఎలా మోసపోతున్నారనే అంశాన్ని చూపించడంతో పాటు మోసాలకు పాల్పడేవారికి శిక్ష తప్పదనే సందేశాన్ని కూడా అందించామని మేకర్స్ తెలిపారు. విహాన్ని హెగాడే, కృతివర్మ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం, దర్శకత్వం: షెరాజ్ మెహదీ.



## వ్యసనం.. ఓ మానసిక రోగం

ఏ వ్యసనమైనా విలాసం కాదనీ, అది ఓ మానసిక రోగమని అంటున్నది బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. షూటింగ్‌లతో ఎప్పుడూ బిజీగా ఉండే జాన్వీ.. సామాజిక అంశాలపైనా బాధ్యతతో వ్యవహరిస్తుంటుంది. మద్యపానం, దాని వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తుంటుంది. ఇటీవల ఓ స్వచ్ఛంద సంస్థతో కలిసి.. మద్యపానంపై ఓ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నది. ఈ సందర్భంగా మద్యపానం, దాని వల్ల కలిగే ఇబ్బందుల గురించి కీలక వ్యాఖ్యలు చేసింది. "మద్యానికి బానిసలైన వ్యక్తులను, వారి వ్యక్తిత్వాన్ని ఎవరూ తక్కువ చేయొద్దు. నిజానికి మద్యపానంతో పాటు ఏ వ్యసనమైనా.. చెడు అలవాటు కాదు. ఒక మానసిక సమస్య మాత్రమే. ఒత్తిడి, బాధలు, వ్యక్తిగత సమస్యల వల్లే చాలామంది వాటికి అలవాటు పడతారు. అలాంటివారిని నేరస్తుల్లా కాకుండా.. రోగుల్లా చూడాలి. వారిని విమర్శించడం, దూరంగా ఉంచడం వంటివి చేయొద్దు. వారికి ప్రేమను పంచాలి. తోటివారి నుంచి సానుభూతి, మద్దతు లభిస్తేనే అలాంటి వారు త్వరగా మారతారు" అంటూ చెప్పుకొచ్చింది జాన్వీ. మద్యపానం తన జీవితంపైనా ప్రభావం చూపిందని వెల్లడించింది. "నేను కూడా అప్పుడప్పుడూ మద్యం తీసుకునేదాన్ని. కానీ, కొన్నిరోజులకు నాకు తెలియకుండానే దానికి బానిసగా మారిపోయా! వ్యసనం అంటే మనతో ఎవరో అపరిచిత వ్యక్తి ఉనట్టే అనిపిస్తుంది. మన ప్రవర్తన పూర్తిగా మారిపోతుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కూడా జాగ్రత్తగా అడుగులు వేయాల్సి వచ్చేది. ఈ అలవాటు గురించి గతంలో నేనెప్పుడూ మాట్లాడలేదు. కానీ, నా చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఈ సమస్యతో బాధపడటం చూసిన తర్వాత, ఇది మానసిక ఆరోగ్య సమస్య అని అర్థమైంది. ఈ వ్యసనం వల్ల జీవితంలో ఎన్నో కోల్పోతామనీ, ఎంతో నష్టపోతామని తెలిసిన తర్వాత.. ఏం చేయాలనే దానిపై అవగాహన వచ్చింది" అంటూ చెప్పుకొచ్చింది. ఇక సినిమాల విషయానికి వస్తే.. దేవర చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది జాన్వీ. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన పెద్దిలో నటిస్తున్నది. ఈ సినిమా త్వరలోనే విడుదల కానున్నది.



## హారర్ థ్రిల్లర్ '418'

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్, అగ్ర దర్శకుడు ప్రశాంత్‌నీల్ భాగస్వామ్యంలో తెరకెక్కుతున్న తాజా చిత్రానికి '418' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కీర్తన్ నాదగౌడ దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రశాంత్‌నీల్ సమర్పకుడు. సూర్యరాజ్, హనురెడ్డి, ప్రీతి పగడాల ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు. ఓ గ్రామంలోని మెడికల్ కాలేజ్ నేపథ్యంలో జరిగే కథ ఇదని, సైన్స్, మూఢనమ్మకాల మధ్య అర్థంకాని ఓ రహస్యాన్ని ఛేదించే క్రమంలో ఆద్యంతం ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: వెంకీ జీ, సంభాషణలు: మోహన్ బి ఎస్, దర్శకత్వం: కీర్తన్ నాదగౌడ.



## ఒకవేళ అనుష్క అలా చేస్తే.. నిజంగా షాకింగే

హీరోయిన్ అనుష్క శెట్టి బయట కనిపించి చాలా ఏళ్లు గడిచిపోయింది. 'బాహుబలి' తర్వాత పాన్ ఇండియా క్రేజ్ వచ్చినప్పటికీ ఆచితూచి సినిమాలూ చేస్తూ వస్తోంది. అయితే 'సైజ్ జీరో' చేసిన తర్వాత ఈమెకు బరువు సమస్యలు రావడంతో మూవీస్ అయితే చేస్తోంది గానీ ప్రచారానికి మాత్రం నో చెబుతూనే వస్తోంది. గతేడాది 'ఘాటీ' చిత్రం చేసింది. దీని ప్రమోషన్‌లోనైనా కనిపిస్తుందేమోనని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేం జరగలేదు. అలాంటిది ఇప్పుడు చిత్రమైన రూమర్ వినిపిస్తోంది. అనుష్క ఇప్పటివరకు తెలుగు, తమిళంలో మాత్రమే సినిమాలు చేసింది. తొలిసారి మలయాళంలో 'కథనార్' అనే మూవీలో నటించింది. రీసెంట్‌గానే తెలుగు వెర్షన్ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. ఇందులో స్వీటీని ఒకటి రెండు షాట్స్‌కే పరిమితం చేయడంతో ఆమె ఫ్యాన్స్ కాస్త డిసప్పాయింట్ అయ్యారు. అయితే ఎప్పుడూ లేని విధంగా ఈ చిత్ర ప్రచారానికి అనుష్క.. ఏకంగా హైదరాబాద్ వస్తుందని టాక్ వినిపిస్తోంది. కానీ ఆడియెన్స్ మాత్రం నమ్మట్లేదు. ఎందుకంటే తెలుగులో నేరుగా సినిమాలు చేసినప్పుడే వాటిని ప్రమోట్ చేసేందుకు బయటకు రాలేదు. అలాంటిది ఓ మలయాళ డబ్బింగ్ చిత్రం కోసం హైదరాబాద్ వస్తుందా? సందేహమే అని మాట్లాడుకుంటున్నారు. ఈ ఏడాది ద్వితియార్థంలోనే మూవీ థియేటర్లలోకి వస్తుందని అధికారికంగా ప్రకటించారు. కానీ ఏ నెల అనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. 9వ శతాబ్దానికి చెందిన కథనార్ అనే క్రైస్తవ మతప్రచారకుడి జీవితం ఆధారంగా దీన్ని తెరకెక్కిస్తున్నారు.



## కష్టకాలంలో తన కుటుంబం అండగా నిలిచిందన్న హన్సిక

తెలుగు, తమిళ చిత్రాలతో 'యాపిల్ బ్యూటీ'గా పేరు తెచ్చుకున్న హన్సిక, తన విడాకుల వార్తలపై ఎట్టకేలకు మౌనం వీడారు. భర్త సోహెల్ కతురియాతో నాలుగేళ్ల బంధానికి స్వస్తి పలుకుతూ ముంబై కోర్టులో విడాకులు తీసుకున్నట్లు వస్తున్న వార్తలపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. "మనం తప్పు ట్రైన్ ఎక్కామని తెలిసినప్పుడు, వీలైనంత త్వరగా దిగిపోవడమే మంచిది" అంటూ వైవాహిక బంధం ముగియడంపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. తన నిర్ణయం పట్ల తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆమె స్పష్టం చేశారు. జనాలకు హెడ్ లైన్స్, క్లిక్ బైట్స్ కావాలి కానీ, తనకు వ్యక్తిగత ప్రశాంతత అంతకంటే ముఖ్యమని హన్సిక పేర్కొన్నారు. విడాకుల తర్వాత మానసిక ప్రశాంతత కోసం జపాన్ వెళ్లి వచ్చానని, ఈ కష్టకాలంలో తన కుటుంబం అండగా నిలిచిందని తెలిపారు. 2022లో అట్టహాసంగా జరిగిన ఈ వివాహం, ఓటీటీలో డాక్యుమెంటరీగా కూడా విడుదలైంది. అప్పట్లో హన్సిక తన స్నేహితురాలి మాజీ భర్త అయిన సోహెల్ ను పెళ్లాడడం చర్చనీయాంశం అయింది. ఇప్పుడు వీరిద్దరి బంధం కూడా ముగియడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఏదేమైనా, తన శ్రేయస్సుకే ప్రాధాన్యతనిస్తూ హన్సిక తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.